

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 78 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 9, ఫిబ్రవరి 2025 | పేజీలు 8 | వెల రూ. 5


పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


## ఇది ఢిల్లీ ప్రజలకు..
# పండుగ రోజే !

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(జై భీమ్ డెస్క్) :**

ఆప్ నుంచి..కేజ్రీవాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి లభించిందని ప్రధాని మోదీ అన్నారు. ఇది ఢిల్లీ ప్రజలకు పండగ రోజని అన్నారు. ఇంతటి విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్ధిలో చూపిస్తామన్నారు. ఢిల్లీలో బీజేపీ విజయం సామాన్యమైనది కాదు.. ఢిల్లీ వికాస్ , విజన్ కోసం ముందుకెళ్తామన్నారు. ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారు. ఢిల్లీ ప్రజల సేవకోసమే బీజేపీ ఉన్నదని అన్నారు. ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగించిన విషయం తెలిసిందే. మొత్తం70 కి పైగా అసెంబ్లీ స్థానాలకు బీజేపీ48 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. మ్యాజిక్ ఫిగర్ ను దాటి 27 ఏళ్ల తర్వాత

(మిగతా 4వ పేజీలో..)





### ఆప్ నుంచి..కేజీవ్రాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి

ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్ధిలో చూపిస్తాం
ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ
జీరోతో పోటీపడ్డ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ
బిజెపి కార్యాలయంలో విజయోత్సవ సభలో మోదీ

## ఆప్ ఓటమి వేళ... సచివాలయంలో ఫైళ్ల సీజ్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్):**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర ఓటమి ఖాయం కావడంతో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. సచివాలయం నుంచి ఏ ఒక్క ఫైల్ బయటకు వెళ్లొద్దని.. అన్ని రికార్డ్స్ భద్రపరచాలని ఆదేశించారు. గత పదేళ్లుగా ఆప్ అవినీతిపై బీజేపీ ఆరోపణలు చేస్తున్న సంగతి తెలిసిందే. బీజేపీ అధికారంలోకి వచ్చాక అసెంబ్లీలో కాగ్ నివేదికలు ప్రవేశ పెడతామని ఇటీవల ప్రధాని మోడీ కూడా తెలిపారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి భారీ విజయం ఖాయమైంది. 70 అసెంబ్లీ స్థానాల్లో47 స్థానాల్లో కమలం పార్టీ దూసుకుపోతోంది. ఇక, కాంగ్రెస్ పార్టీ మూడోసారి కూడా జీరోకే పరిమితమైంది.





## మోడీపై నమ్మకంతో బిజెపి గెలుపు

4

ఢిల్లీ ఫలితాలపై చంద్రబాబు వ్యాఖ్య

## ఢిల్లీ ఫలితాలు మోడీపై నమ్మకానికి నిదర్శనం : పవన్‌కళ్యాణ్

**అమరావతి,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్) :**



ఢిల్లీ ఫలితాలు ప్రధాని నరేంద్ర మోడీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మోడీ లక్ష్యాలను అందుకోవడంలో ఢిల్లీ పాత్ర కీలకమని ప్రశంసించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించడంతో జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి విజయం శుభపరిణామం అని కొనియాడారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారానే అభివృద్ధి సాధ్యమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బిజెపి హామీలను ప్రజలు నమ్మారని, మిత్రపక్ష నాయకులకు అభినందనలు తెలిపారు.



## మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి

పెండింగ్‌లో ఉన్న రూ.408.40 కోట్లు చెల్లించండి
ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్‌కు భట్టి వినతి

4

## ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చావుదెబ్బ : హరీశ్‌రావు




**హైదరాబాద్,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్):** ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కొట్టారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు మిగిలిందని విమర్శించారు. మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ ఘోర పరాజయంలో రాహుల్, రేవంత్ రెడ్డి పాత్ర అమోఘమని సెటైర్లు గుప్పించారు. ఇక్కడ హామీలు అమలు చేయకుండా, ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రాన కాంగ్రెస్‌కు ఓట్లు పడతాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ గ్యారెంటీల నిజస్వరూపం దేశవ్యాప్తంగా బట్టబయలైందని ఆక్షేపించారు. ఢిల్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆగమాగం చేసిన కులగణన ఆ పార్టీకి బెడిసికొట్టిందని విమర్శించారు. ఇప్పటికైనా తప్పులు ఒప్పుకొని, ప్రజలకు క్షమాపణ చెప్పి కులగణను మళ్లీ నిర్వహించాలని సూచించారు. అన్ని కులాలకు సమన్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసిన తర్వాత అప్పుడు ఇతర రాష్ట్రాల్లో రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేసుకోవాలని హితవు పలికారు. లేదంటే రేవంత్ ఎక్కడ అడుగుపెట్టినా ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హరీష్‌రావు హెచ్చరించారు.

## కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేశ్ వర్మ

4,089 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్):**

న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానంలో పర్వేశ్ వర్మ 4,089 ఓట్ల భారీ ఆధిక్యంతో ఆప్ అధినేత, మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించారు. కాగా.. గెలుపు అనంతరం ఆయన ఓ ట్వీట్ చేశారు. హిందీలో 'జైశ్రీరామ్' అని రాసుకొచ్చారు. ప్రస్తుతంపర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ పేరు దేశ వ్యాప్తంగా సంచలనం కావడంతో ఆయన ట్వీట్ కూడా వైరల్ అవుతోంది. ఇదిలా ఉండగా.. పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మను ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి పోటీదారుగా చెబుతున్నారు. ప్రవేశ్ వర్మ 1977 నవంబర్ 7న ఢిల్లీలో జన్మించారు. ఆయన భారతీయ జనతా పార్టీ (బిజెపి) సీనియర్ నాయకుడు, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి దివంగత సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు. అతని తల్లి పేరు రాంప్యారి వర్మ. ప్రవేశ్ వర్మ స్వాతి సింగ్‌ను వివాహం చేసుకున్నారు. ప్రవేశ్ వర్మ తన ప్రాథమిక విద్యను ఢిల్లీ పబ్లిక్ స్కూలలో పూర్తి చేశారు. దీని తరువాత అతను కిరోరి మాల్ కళాశాల నుంచి గ్రాడ్యుయేషన్ డిగ్రీని పొందారు. అంతర్జాతీయ వ్యాపారంలో ఎంబీఏ పూర్తి చేశారు.





## అసెంబ్లీ సాక్షిగా మాదిగలను అవమానించారు : మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్):**

నిండు అసెంబ్లీలో కేసీఆర్ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని అణగ తొక్కుతా అని అవమానిస్తే, 40 నిమి షాల ప్రసంగంలో రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్ పేరు తీయకుండా అవమానించారన్నారని, ఎన్నో ఏళ్లుగా సమాజానికి దూరంగా ఉన్న తనను నరేంద్ర మోదీ గుర్తించి గుండెలకు హత్తుకుని హృదయంలో పెట్టుకున్నార న్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ 2025 డైరీ, క్యాలెం డర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ తన 30 ఏళ్ల పోరాటంలో ప్రతి చోటా తనతో

(మిగతా 4వ పేజీలో..)

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# సంపాదకీయం

## కేజ్రీవాల్ పతనం ఓ గుణపాఠం

రాజకీయాల్లో అవినీతిని ఊడ్చేస్తానంటూ ప్రగల్భాలు పలికి ..రాజకీయంగా అందలం ఎక్కి..అవినీతిని కేరాఫ్ అడ్రస్‌గా మార్చుకున్న ఆప్ పార్టీని ఢిల్లీ ప్రజలే ఊడ్చి పడేశారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన కేజ్రీవాల్ కేవలం ప్రధాని పీఠంపై కన్నేసి ఎప్పుడైతే రాజకీయాలు మొదలు పెట్టారో అప్పుడే ఆయన పతనం ప్రారంభం అయ్యిందని చెప్పాలి. అవినీతి వ్యతిరేక రాజకీయాలు కొనసాగించివుంటు కేజ్రీవాల్ రాజకీయాల్లో వజ్రంలా నిలిచేవారు. దేశ ప్రధాని పదవి కోరుకోకుండానే వచ్చేది. రాజకీయాలకు చుక్కానిగా ఉండేవారు. కానీ ఆయన ఢిల్లీలో పాగా వేయడంతోనే ఇక తనకు ఎదురులేదన్న రీతిలో అవినీతి పంకిలంలో కూరుకు పోయారు. ఆయన మంత్రులు, అనుచరులు, ఎమ్మెల్యేలు అంతా అందులో దిగబడ్డారు. యధారాజా తథా ప్రజా..అన్న సామెతలాగా ఆయనలాగే ఆయన అనుచరగణం రాజకీయాలు నడిపింది. అవినీతి అన్నది అగ్నికణం లాంటిది. దానిని పట్టుకుని సాగాలంటే ధైర్యం కావాలి. కానీ కేజ్రీవాల్ అలాంటి ప్రయత్నాలు చేయలేదు. అందుకే పదేళ్లుగా అందలమెక్కించిన ఢిల్లీ ప్రజలు విసుగుచెంది ఊడ్చేశారు. అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరిన కేజ్రీవాల్ ఓటమిని ఇప్పుడు హజారేనే అభినందించే పరిస్థితి వచ్చింది. అవినీతికి దూరంగా ఉండాలని ఆయన పదేపదే హెచ్చరించినా కేజ్రీవాల్ పెడచెవిన పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలకు తానొక బ్రాండ్ అని ప్రచారం చేసుకున్న కేజ్రీవాల్ దానికి కట్టుబడి ఉండలేదు. అనేక అవినీతి కేసుల్లో తానూ, తన అనుయాయులు ఇక్కుకుని విలవిల్లాడుతూ..కేవలంమోడీని చూపి రాజకీయం చేశారు. అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకుని పట్టుతప్పారు. అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారని తెలుసుకున్న ప్రజలు ఇప్పుడు ఊడ్చేశారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావానికి దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు సంచలనంగా మారిన ఆప్ ఇప్పుడు అడ్రస్ గల్లంతయ్యిందనే చెప్పాలి. ఈ ఎన్నికల్లో బిజెపి బాగా కష్టపడి పనిచేసిందనే కన్నా, ఆప్ తన సైద్ధాంతికత నుంచి తప్పుకోవడమే ఓటమికి కారనమని చెప్పుకోవాలి. ప్రజలకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్, ఉచిత విద్య లాంటి నినాదాలతో మార్మోగించిన కేజ్రీవాల్ అసలు సమస్యలు పక్కన పెట్టారు. ఢిల్లీ వాతావరణ కాలుష్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మంచినీటి సరఫరాకు కారణమైన యమునా నది కాలుష్యం గురించి మాట్లాడలేదు. మోడీని, బిజెపిని విమర్శించడమే రాజకీయంగా ముందుకు సాగారు. అందుకే పదేళ్లుగా అధికారంలో ఉన్నా..లాభం లేకుండా పోయిందని ప్రజలు ఆలోచించారు. చివరకు కేజ్రీవాల్‌ను కూడా ఓడించేలా చేశారు. సిఎం అతిశీని కూడా ఓడించారు. రాజకీయాల్లో హీరియిజం ఉండాలి. శత్రువును ఎదుర్కొనే ధైర్యం ప్రదర్శించాలి. కానీ అలాంటివేవీ కేజ్రీవాల్ చేయలేదు. రాజకీయాల్లో అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకున్న ఆప్ అనతి కాలంలోనే అవినీతి పార్టీగా ముద్ర వేసుకుంది. ఈ క్రమంలో ఢిల్లీలో ఓటమి అన్నది కేజ్రీవాల్ స్వయంకృతం. నిజాయితీగా ఢిల్లీలో పాలన చేసివుంటే ఆయన ప్రతిభ ఇనుమడించేది. ప్రజలు ఆదరించేవారు. కానీ అది వదిలిపెట్టి దేశమంతా తిరిగి, తానే ప్రధాని కావాలన్న దురాలోచనలో రాజకీయాలు చేసి చతికిలపడ్డ తీరు..భారత రాజకీయాల్లో ఓ గుణపాఠం లాంటివి. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు నడిచాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో కలసి అవినీతి స్కామ్‌లో ఇరుక్కోవడం ఆయన పతనానికి నాంది పలికింది. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్... కాంగ్రెస్ పంచనే చేరారు. ఇవన్నీ గమనిస్తూ వచ్చిన ప్రజలు రాజకీయాల్లో అబద్ధాలుచెప్పే వ్యక్తిగా గుర్తించారు. అబద్ధాలుచెప్పేవారిని ప్రజలు పెద్దగా పట్టించుకోరు. కానీ నిజాయితీగా ఉంటానంటూ అబద్ధాలుచెబితే మాత్రం సహించరు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా.. అవినీతి లేనిదే కేసులు చుట్టుకోవు. మోడీని నిందించినంత మాత్రాన తన అవినీతిని కప్పిపుచ్చుకోలేరు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి కూడా గుణపాఠం లాంటివే. తన రాజకీయ ధోరణిని కాంగ్రెస్ మార్చుకోవాల్సి ఉంది. కుటుంబ రాజకీయాలు చేసినా, ప్రజాస్వామ్య బద్ధంగా నడుచుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు ఇకముందు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలతో దేశ ప్రధాని కావడమే లక్ష్యమన్న రీతిలో ముందుకు సాగారు. పరమపద సోపాన పటంలో పెద్దపాము మింగితే పడ్డట్లుగా కిందపడ్డారు. ఇప్పుడు ఆయన అవినీతి వ్యతిరేక మాటలు చెబితే ఇక ప్రజలు నమ్మరు. ఏం చెబితే , ఏం చేస్తే రాకీయంగా ఎదుగగలమో కొత్తగా ఆలోచించాలి. అవినీతికి సంబంధించి మాట్లాడితే ప్రజలు ఛీత్కరించే పరిస్థితి వచ్చింది. దీంతో ఇప్పుడు కేజ్రీవాల్ పతనం కూడా ఓ రాజకీయ గుణపాఠంగా చూడాలి.

## ఆప్ ఓటమి స్వయంకృతమన్న ఆమ్ ఆద్మీ

**కేజ్రీవాల్ అవినీతే కొంపముంచిందన్న హజారే**



**ముంబయి,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్):**

ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై అన్నా హజారే స్పందించారు. అధికార దాహం తోనే మాజీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్ హారే ఓడిపోయారని ధ్వజమెత్తారు. కేజీవ్రాల్‌పై అనేక అవినీతి ఆరోపణలు వచ్చా యన్నారు. లిక్కర్ స్కామ్‌తో కేజీవ్రాల్ అప్రతిష్ఠపాలయ్యారని, అందుకే ఆప్ ను ప్రజలు ఓడించారరని దుయ్యబట్టారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి దూసుకుపోతోంది. ఇప్పటివరకు జరిగిన ఓట్ల లెక్కింపులో బిజెపి మ్యాజిక్ ఫిగర్ 36 దాటింది. ప్రస్తుతం బిజెపి 46స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతుండగా అధికార పార్టీ ఆప్ 24 సీట్లలో ముందంజలో ఉంది. కేజ్రీవాల్‌తో పాటు సిఎం అతిషి కూడా ఓటమి చెందారు. ఈ క్రమంలో సామాజిక కార్యకర్త అన్నా హజారే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమిపై స్పందించారు. ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తికి మంచి క్యారెక్టర్ ఉండాలని, మంచి ఆలోచనపరులనే ప్రజలు ఎన్నుకుంటారంటూ మాజీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ పార్టీ ఓటమిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పటినుంచో ఎన్నికల విషయంపై కేజీవ్రాల్ ను హెచ్చరించినా, వాటిని పెడచెవిన పెట్టారని.. దాని ఫలితమే ఇదన్నారు అన్నా హజారే. ఎన్నికల్లో పోటీ చేయడంపై పలుమార్లు హెచ్చరించాను. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థికి మంచి వ్యక్తిత్వంతో పాటు, మంచి ఆలోచనలు ఉండాలని నేను భావిస్తాను. వ్యక్తికి సంబంధించిన క్లీన్ ఇమేజ్ ఉండాలి. లేకపోతే ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఆప్ నేతలు అవినీతి ఆరోపణల్లో చిక్కుకుని జైలుకు వెళ్లారు. ఇలాంటివి ఉండకూడదని చాలా కాలం నుంచి చెబుతున్నాను. ఆప్ నేతలు లిక్కర్ స్కామ్, అనివీతి ఆరోపణలలో చిక్కుకున్నారు. వాటి ఫలితంగా అరవింద్ కేజీవ్రాల్ ఇమేజ్ దెబ్బతింది. అందువల్లే ఆప్ నేతలకు, కేజీవ్రాల్‌కు ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ప్రజలకు సేవ చేయడం భగవంతుడికి సేవచేయడమేనని, అలాంటి భావన లేకుంటే ఏ పార్టీ కూడా రాణించదని అన్నారు.

# మోడీ రాజకీయాలతో చిత్తయిన కేజ్రీవాల్

**సొంత నియోజకవర్గంలోనే ఓటమి చెందేలా వ్యూహాలు**

**మోడీని ఎదరించాలని చూసి దెబ్బతిన్న ఆమ్ ఆద్మీ**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్):**

రాజకీయాల్లో ఎత్తులు పై ఎత్తులు..వ్యూహాలు, ప్రతి వ్యూహాలు సహజం. ఎదుటి పార్టీని బట్టి వ్యూహాలు పన్నాలి. అలా రాజకీయాలను మలుపుతిప్పడంతోనే అధికారం సాధ్యం. బిజెపి ఇప్పుడు ఇదే ఎత్తుగడలతో పనిచేస్తోంది. బిజెపి ఎక్కడా మడికట్టుకుని పాతకాలపు బూజుపట్టిన సిద్ధాంతాలతో లేదు. మోడీ అధికారం చేపట్టాక, రాజకీయాల గతిని మార్చారు. అందుకే ఆప్‌ను దెబ్బ కొట్టేందుకు తిరుగలేని వ్యూహం రచించారు. అవినీతి వ్యతిరేక నినాదంతో వచ్చిన కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయే వరకు వేచిచూసింది. అక్కడి నుంచే ఇక ఎదురుదాడితో రాజకీయం మొదలు పెట్టి, ఢిల్లీలో తిరుగులేని దెబ్బ కొట్టింది. బెంగాల్లో అనుసరించిన వ్యూహాన్ని బిజెపి ఢిల్లీలో అనుసరించింది. మమతా బెనర్జీ బెంగాల్లో గెలిచినా, ఎమ్మెల్యేగా ఓడారు. ఆమెను కదలకుండా చేయడంలో వ్యూహం పన్నారు. ప్రచారంలో దూకుడు ప్రదర్శించకుండా చేశారు. ఇప్పుడు కేజ్రీవాల్ విషయంలో అదే చేశారు. కేజ్రీవాల్‌ను ఓడించేందుకు వేసిన ఎత్తులు ఫలించాయి. వ్యూహాలు అనుకూలించాయి. ఆమ్ ఆద్మీ పేరుతో నేనో సామాన్యుడిని.. మీలో ఒకడినంటూ రాజకీయాల్లోకి వచ్చి.. ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో వరుసగా మూడు సార్లు గెలిచి.. ముఖ్యమంత్రిగా పనిచేసిన అరవింద్ కేజీవ్రాల్ మరో సామాన్యుడి చేతిలో ఓడిపోయారు. ఢిల్లీ సీఎంగా ఉంటూ.. జాతీయ రాజకీయాల్లో మోదీని నిలువరించే నాయకుడిని తానేనంటూ దేశ వ్యాప్తంగా ఆప్‌ను విస్తరించే పనిలో పడ్డారు. ఢిల్లీ తర్వాత పంజాబ్‌లో ఆప్‌ను అధికారంలోకి తీసుకొచ్చి దేశం దృష్టిని ఆకర్షించారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు కాంగ్రెస్‌ను కాదని, తనకు మద్దతు ఇచ్చేలా రాజకీయ వ్యూహాలు పన్నారు. చివరికి మోదీ పన్నిన వ్యూహంలో చిక్కుకున్నారు. న్యూఢిల్లీ శాసనసభ స్థానం నుంచి వరుసగా మూడుసార్లు విజయం సాధించిన అరవింద్ కేజీవ్రాల్.. నాలుగోసారి అదే నియోజవర్గం నుంచి పోటీచేసి ఓడిపోయారు. తన ప్రత్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్‌పై స్వల్ప తేడాతో ఓటమి చెందారు. తక్కువ మెజార్టీతో ఓడిపోయినప్పటికీ ఆప్‌కు గట్టి ఎదురుదెబ్బగా చూడాల్సి ఉంటుంది. తనను చూసి మిగిలిన 69 మంది ఆప్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేసిన కేజీవ్రాల్.. తన సొంత నియోజకవర్గంలో ఓడిపోవడం బిగ్ షాక్‌గా చెప్పుకోవాలి. ముఖ్యంగా ఢిల్లీలో అధికారంలోకి రావడంతో పాటు కేజీవ్రాల్‌ను ఓడించాలని మోదీ టా÷-గ్గ÷ట్‌గా పెట్టుకున్నారు. బయటకు చెప్పకపోయినప్పటికీ కేజీవ్రాల్‌ను రాజకీయంగా దెబ్బతీయాలంటే ఆయన సొంత నియోజకవర్గంలో ఓడించాలని టా÷-గ్గ÷ట్ ఫిక్స్ చేసి మరీ కేజీవ్రాల్‌ను ఓడించారనే ప్రచారం జరుగుతోంది. కేజీవ్రాల్ దేశ వ్యాప్తంగా తన పార్టీని విస్తరించే పనిలో మోదీని టార్గెట్ చేశారు. పరుష పదజాలంతో కేంద్రప్రభుత్వాన్ని టార్గెట్ చేయడంతో పాటు.. ముఖ్యంగా మోదీపై పదునైనా విమర్శలు చేసేవారు. కాంగ్రెస్ పరిస్థితి ప్రస్తుతం అంతంత మాత్రంగానే ఉండటంతో ఢిల్లీలో ఈసారి గెలిస్తే దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాలనే ఆలోచనలో కేజీవ్రాల్ ఉన్నారు. కాంగ్రెస్ లేకుండా అన్ని ప్రాంతీయ పార్టీలతో కలిపి ఓ కూటమిని ఏర్పాటుచేయాలనే ప్లాన్‌లో ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఈ క్రమంలో కేజీవ్రాల్‌ను ఎమ్మెల్యేగా తన సొంత నియోజవకర్గంలో ఓడించాలనే లక్ష్యంతో పర్వేష్‌ను రంగంలోకి దింపారు. మోదీ తన లక్ష్యసాధనలో సక్సెస్ అయినట్లు ప్రస్తుతం ఫలితాల సరళి చూస్తే అర్థమవుతోంది. విద్యావంతులు, ఉద్యోగులు ఓట్లు వేసే పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపులోనూ కేజీవ్రాల్ వెనుకబడ్డారు. ఆ తర్వాత ఈవీఎంల ఓట్ల లెక్కింపులో రెండు, మూడు రౌండ్లు స్వల్ప మెజార్టీ కనబర్చినప్పటికీ రెండు నుంచి మూడు వందలకు మించి అధిక్యం కనబర్చలేదు. మొత్తం 13 రౌండ్లకు గానూ మొదటి రౌండ్‌లో కేజీవ్రాల్‌పై పర్వేశ్ 74 ఓట్ల మెజార్టీ సాధించారు. రెండో రౌండ్‌లో కేజీవ్రాల్ 328 ఓట్లు ఎక్కువ సాధించారు. దీంతో కేజీవ్రాల్ స్వల్ప అధిక్యాన్ని కనబర్చారు. మూడో రౌండ్‌లో కేజీవ్రాల్ దాదాపు 90 ఓట్లు పర్వేష్‌పై ఎక్కువగా సాధించారు. ఆ తర్వాత నాల్గవ రౌండ్ పర్వేష్ అధిక్యం సాధించగా.. ఐదో రౌండ్‌లో కేజీవ్రాల్ అధిక్యాన్ని సాధించారు. ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదో రౌండ్‌లో పర్వేష్ అధిక్యాన్ని సాధించారు. దీంతో పది రౌండ్లు ముగిసే సమయానికి పర్వేష్ .. కేజీవ్రాల్‌పై 1844 ఓట్ల అధిక్యాన్ని కనబర్చారు. మిగిలిన మూడు రౌండ్ల లెక్కింపు తర్వాత పర్వేష్ స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు.



## అక్రమ వలసదారులను వెనక్కి పంపితే తప్పా..?

**ట్రంప్ తీరుతో మోడీని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్**

**విదేశాంగ విధానం తెలియని కాంగ్రెస్ నేతలు**




**వాషింగ్టన్,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్):**

అమెరికాలో అక్రమంగా తిష్టవేసిన వివిధ దేశాల వారిని గుర్తించి వెనక్కి పంపించే విషయంలో అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న చర్యలపై విమర్శలు రావడం సహజం. వీరంతా వీసా తీసుకుని అక్కడ తిష్టవేసిన వారు కాదు. మెక్సికో నుంచి నదులు, పర్వతాలు దాటి అక్రమంగా చేరినవారు మాత్రమే. ఇలాంటివారికి ఆ దేశం ఎందుకు గుర్తిస్తుందన్నదే ప్రశ్న. మనదేశంలో అయితే రోహింగ్యాలు, లేదా బంగ్లాదేశీలు చేరితే మనం ఊరుకుంటాం . కానీ ఇతరదేశాలు ఊరుకోవని గుర్తించాలి. అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించ డానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్న తీరును అభినందించాల్సిందే. అక్రమంగా తిష్టవేసిన వారు ఏదేశం వారైన వెళ్లగొట్టినప్పుడు వెళ్లకతప్పదు. దీనిని కూడా కాంగ్రెస్ రాజకీయం చేస్తోంది. అమానుషమని గొంతు చించుకుంటోంది. మన విదేశాంగ విధానమేంటని ప్రశ్నిస్తోంది. ప్లకార్డులు పట్టుకుని పార్మలెంట్ ముందు గగ్గోలు పెడుతోంది. అమెరికా నుంచి అక్రమంగా గెంటేసి వారి జాబితాలో భారత్‌తో పాటు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారు కూడా ఉన్నారు. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు. అమెరికా మిలటరీకి చెందిన సి -17 ప్రత్యేక విమానంలో తొలుత 104 మందిని అమృత్‌సర్‌కు పంపించారు. మరో 418మందిని గుర్తించి పట్టుకున్నట్లు కూడా అమెరికా మన విదేశాంగాశాఖకు తెలిపింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఇమ్మిగ్రేషన్ ఎజెండాను నెరవేర్చడానికి సైన్యం సహాయం తీసుకుంటున్నారు. దీని కింద సైనిక విమానాల సహాయంతో ప్రజలను బహిష్కరించే పని ప్రారంభించారు. అమెరికాలో భారత్‌కు చెందిన దాదాపు 7లక్షల 25వేలకుపైగా మంది సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉంటున్నట్టు గుర్తించారు. వీరంతా మెక్సికో ద్వారా అక్రమంగా తమ దేశంలో ప్రవేశించారని, వీరివద్ద ఎలాంటి పత్రాలు లేవని తెలుసుకున్నారు. వీరిలో 18 వేల మందిని భారత్‌కు తరలించేందుకు జాబితా రూపొందించింది. ఈ విషయంలో భారత్ కూడా తమ స్పందనను తెలియజేసింది. అక్రమ వలసలకు తాము కూడా వ్యతిరేకమని స్పష్టం చేసింది. వీసా గడువు ముగిసినా సరైన పత్రాలు లేకుండా అమెరికా సహా ఎక్కడ ఉన్నా భారతీయులను వెనక్కి తీసుకొస్తామని తెలిపింది. కాగా, మెక్సికో, సాల్వెడార్ తర్వాత అమెరికాలో ఎక్కువగా ఉంటున్నది భారతీయులే అని లెక్కలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ట్రంప్ సారథ్యంలో అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తిస్తున్న అధికారులు వారిని ఆయా దేశాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌కు ఓ విమానం బయలుదేరింది. సీ17 విమానంలో వీరిని తరలించారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇప్పటివరకు 8వేల మంది వరకు అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు ఒక్కో వ్యక్తిపై అమెరికా దాదాపు 4వేల 675 డాలర్లు ఖర్చు చేస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు, అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దేశం నుండి బహిష్కరించాల్సిన 1.5 మిలియన్ల మంది వ్యక్తుల జాబితాను సిద్ధం చేసింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తిప్పి పంపించారు. మన పౌరుల్లో ఎవరైనా అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లయితే, వారు భారతీయ పౌరులు అయితే, స్వదేశానికి చట్టబద్ధంగా తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. చొరబాట్ల ద్వారా అక్రమంగా మరో దేశంలో ఉంటున్న వారికి చట్టబద్ధత అనేది ఉండదు. ఈ విషయం తెలిసీ కాంగ్రెస్ రాజకీయం చేయడం, విమర్శలు చేయడం కేవలం రాజకీయ ఎజెండా తప్ప మరోటి కాదు.

## ఇలా మీలో మీరే కొట్టుకుంటూ ఉండండి


**అప్పుడు కూటమి ఏర్పాటు అవసరమేముంది**

**ఢిల్లీ ఫలితాల తీరుపై కాశ్ఈమర్ సిఎం ఓమర్ అబ్దుల్లా**

**ఆప్, కాంగ్రెస్‌ల తీరుపై అసహనం**

**శ్రీనగర్,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్) :**

దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగానే ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్‌ను దాటి దూసుకుపోతోంది. అధికార ఆమ్‌ఆద్మ ఓడిపోగా, కాంగ్రెస్ పార్టీ ఖాతా కూడా తెరవలేదు. దీనిపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ ఆప్, కాంగ్రెస్‌లకు చురకలు అంటించారు. దిల్లీలో బలం ఉన్న ఆప్‌కు కాంగ్రెస్ సహకరించలేదని, అందువల్లే ఎన్నికల ఫలితాల్లో వెనకబడిపోతున్నారని మండిపడ్డారు. ఇంకా మీలో మీరే కొట్టుకుంటూ ఉండండి అంటూ వారి తీరుపై అసహనం వ్యక్తంచేశారు. దిల్లీ ఎన్నికల విషయంలో 'ఇండియా' కూటమిలో భాగమైన కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ పార్టీల మధ్య విభేదాలు తలెత్తాయి. దాంతో ఇరుపార్టీలు వేరువేరుగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించాయి. అంతేకాకుండా ఎన్నికల ప్రచారాల సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆప్‌పై పలు ఆరోపణలు చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఇండియా కూటమికి ప్రాముఖ్యం తగ్గిపోయిందంటూ ఆప్ సహా కూటమి నేతలు అసహనం వ్యక్తంచేశారు. దీనివల్ల ఆగ్రహానికి గురైన ఒమర్‌అబ్దుల్లా కలసికట్టుగా లేకపోతే కూటమికి ముగింపు పలకాలంటూ వ్యాఖ్యానించారు. కేంద్రంలోని ఎన్డీయే సర్కారును గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి ఇండియా కూటమిగా ఏర్పడ్డాయి. ఎన్నికల సమయంలో స్థానిక పార్టీలు బలంగా ఉన్న ప్రాంతాల్లో కాంగ్రెస్ పోటీ చేయకుండా వారికే అవకాశం ఇవ్వాలనే ఒప్పందంతో ఈ కూటమి ఏర్పడింది. కాగా ఆప్ అధికారంలో ఉన్న దిల్లీలో తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అయితే అప్పటికే జరిగిన లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయాన్ని ఎదుర్కోవడంతో ఆప్ దానికి అంగీకరించలేదు. దీంతో రెండు కూటమి పార్టీలు ఒంటరి పోరుకు సిద్ధమయ్యాయి. ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం పేలవమైన పనితీరుపై ప్రతిపక్ష వర్గాల మధ్య మేధోమథనం తీవ్రమైంది. ఇండియా అలయన్స్‌లో ముఖ్యమైన భాగస్వామి అయిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఢిల్లీ ఫలితాలపై సోషల్ మీడియా వేదికగా పోస్ట్‌ను పంచుకున్నారు. రామాయణాన్ని షేర్ చేసిన ఒమర్ అబ్దుల్లా, 'మీలో మీరు మరింత పోరాడండి' అని రాశారు. దీని ద్వారా, ఎన్నికల సమయంలో ఇండియా అలయన్స్‌లో స్పష్టంగా కనిపించిన విభేదాలపై ఆయన వ్యంగ్య వ్యాఖ్య చేశారు. ఇంకా కొట్లాడుకోండి, ఇంకా దారుణ ఫలితాలు చూస్తారంటూ ఒమర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఢిల్లీ ఫలితాలపై స్పందిస్తూ.. రామాయణం వీడియోని షేర్ చేశారు ఒమర్ అబ్దుల్లా..ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రారంభ ట్రెండ్స్‌లో, భారతీయ జనతా పార్టీ మెజారిటీ సాధిస్తున్నట్లు కనిపిస్తోంది. అదే సమయంలో, ఆమ్ ఆద్మీ పార్టీ బీజేపీ నుంచి గట్టి పోటీని ఎదుర్కొంటోంది. ఢిల్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 36 సీట్లు అవసరం. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు కావల్సిన మేజిక్ ఫిగర్‌ను బీజేపీ దాటేసినట్లు కనిపిస్తుంది.



# వయోవృద్ధులకు తగిన ప్రాధాన్యతనివ్వాలి

డిఆర్ఓ వైవి. గణేష్



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వయోవృద్ధులకు తగిన ప్రాధాన్యతను తప్పనిసరిగా ఇవ్వాలని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వైవి. గణేష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాస్థాయి వయోవృద్ధుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్ మాట్లాడుతూ వయోవృద్ధులను గౌరవించడం, వారి సంక్షేమం కోసం జిల్లా అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో వయోవృద్ధులను ప్రాధాన్యత, ప్రత్యేక సేవలను అందించాలన్నారు. ప్రతి గురువారం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వయోవృద్ధుల కోసం ప్రత్యేక ఓపీ సేవలను అందించాలన్నారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించేట పృడు వయోవృద్ధులకు కేటాయించిన సీట్లలో వారే కూర్చునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. బ్యాంకులలో కూడా వయోవృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్ , ప్రాధాన్యతతో కూడిన సేవలను అందించాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ క్షమా దేశ్ పాండే మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం - 2007 పై ప్రత్యేక అవగాహన సదస్సులను జిల్లా మండల స్థాయిలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వయోవృద్ధుల కోసం ఉచిత న్యాయ సేవలను సంస్థ ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి, జిల్లా ఆసుపత్రుల నిర్వహణ అధికారి డాక్టర్ గౌతమ్ చౌహాన్, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ ఇక్తార్ అహ్మద్, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ రవి కృష్ణ, వయోవృద్ధుల జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ అనితారెడ్డి, తీరాల యుగేందర్ దామెర నరసయ్య కొండ బత్తుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రవాణా అధికారి గంధం లక్ష్మీ సస్పెండ్



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ జిల్లా రవాణా అధికారి గంధం లక్ష్మిని విధుల నుండి సస్పెండ్ చేస్తూ అదే కార్యాలయంలో పని చేస్తున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్. శోభన్ కుమార్ కు డిటిఓ వరంగల్ గా పూర్తి ఆదనవు బాధ్యతలు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు జిల్లా రవాణా అధికారి గంధం లక్ష్మిను ఇటీవల జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రభుత్వానికి సరెండర్ చేయగా, ప్రభుత్వం లక్ష్మీను విధుల నుండి సస్పెండ్ చేస్తూ రాష్ట్ర రవాణా కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించింది.

# క్రీడలు మంచి ఆరోగ్యాన్ని ఉల్లాసాన్ని కలిగిస్తాయి

చింత అన్వేష్ నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్
క్రీడలను రాణించిన వ్యక్తుల్ని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలి
రామకృష్ణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వరంగల్



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

ఓ సిటీ మైదానంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ హాజరై యువజన క్రీడ ఉత్సవాల్లో భాగంగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేయడం జరిగింది వాలీబాల్ పురుషుల విభాగంలో గీసుకొండ మొదటి బహుమతి ప్రధానం చేశారు రెండో బహుమతి రేపటి మండలనికి రావడం జరిగింది. అదేవిధంగా కబడ్డీ మహిళా విభాగంలో భాగంగా నర్సంపేట మొదటి బహుమతి రాగా రెండో బహుమతి గీసుకొండ రావడం జరిగింది రన్నింగ్ మరియు షటిల్ సింగిల్ నర్సంపేట రావడం జరిగింది అనంతరం యువతను ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని మానసిక ఉల్లాసానికి క్రీడలో ఎంతగానో ఉపయోగపడతాయని యువత గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని క్రీడల్లో రాణించిన వ్యక్తులను స్ఫూర్తిదాయకంగా తీసుకొని భవిష్యత్తులో గొప్ప స్థాయికి వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, పి ఈ టి లు జలగం రఘువీర్, శ్రీనివాస్, భాష సమ్మయ్య సుభద్రా సురేష్, భిక్షపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూనె గింజలు మొక్కజొన్న ఆయిల్ పామ్ సాగుపై వృత్తి నైపుణ్య శిక్షణ

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**




ఆత్మ వరంగల్ సౌజన్యంతో కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు నందు నూనె గింజలు, మొక్కజొన్న మరియు ఆయిల్ పామ్ సాగుపై కొనసాగుతున్నా వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమం ఆరవ రోజుతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నూనె గింజ పంటలు, ఆయిల్ పామ్ పంటలపై శిక్షణ ప్రాముఖ్యతను సంతరించుకుందని చెప్పారు. మన రాష్ట్రం ఈ పంటలను సాగు చేసుకుని రైతుల యొక్క నికర ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చని ఇవి మంచి ప్రత్యామ్నాయ పంటలని తెలియజేశారు. డాక్టర్ సిహెచ్. సౌమ్య సేద్య విభాగ శాస్త్రవేత్త ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలోని ముఖ్య అంశాలను తెలియజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి అనురాధ రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.చివరిగా గ్రామ యువతకు సర్టిఫికెట్లను అందించారు.ఈ కార్యక్రమంలో సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ రాజు, గ్రామీణ యువత, కెవికె సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10న విమెన్ వేల్నేస్స్ అవేర్నెస్ ప్రోగ్రాం అండ్ హెల్త్ క్యాంపు

గోడ పత్రికను ఆవిష్కరించిన వైస్ ఛాన్సలర్



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

విశ్వవిద్యాలయ హెల్త్ సెంటర్, కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా టీచర్ ల అసోసియేషన్ హన్మకొండ అద్వర్యంలో డాక్టర్ వాసవి హాస్పిటల్స్ సౌజన్యంతో విశ్వవిద్యాలయ హెల్త్ సెంటర్ లో ఫిబ్రవరి 10వ తేది ఉదయం 10.00 గంటల నుంచి మద్యహ్నాం 1.00 గంటల మధ్య "విమెన్ వేల్నేస్స్ అవేర్నెస్ ప్రోగ్రాం అండ్ హెల్త్ క్యాంపు" నిర్వహిస్తున్నాటు, విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొనాలని మెంబెర్ ఇంచార్జ్ ఆచార్య ఎన్. ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. దీనికి సంబందించిన గోడ పత్రికను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ఆచార్య సి.జే.శ్రీలత, ఆచార్య జే. కృష్ణవేణి, డాక్టర్ బి. రాధిక రాణితో కలిసి ఆవిష్కరించారు.

## దివంగత ప్రో. మూల వెంకట్ రెడ్డి స్మారక వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

దివంగత ప్రో. మూల వెంకట్ రెడ్డి స్మారక వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్ ను స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ నెల 15,16 తేదీల్లో హనుమకొండ జెఎన్ఎస్ మైదానంలోజరిగే ఈ వాలీబాల్ పోటీల్లో మొదటి నాలుగు ఉత్తమ జట్లకు చెందిన విజేతలకు జ్ఞాపికతో పాటు 20వేలు, 15 వేలు, 10వేలు, 5వేలు చొప్పున నగదు పురస్కారాలు అందజేయబడుతాయని. యువత పెద్ద సంఖ్యలో హాజరై ఈ వాలీబాల్ టోర్నమెంట్ను విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగయ్య, బొబ్బిలి వెంకట్ రెడ్డి, బొబ్బిలి లింగారెడ్డి, సుధాకర్, సారంగపాణి, ద్రోణచారి, శేఖర్ గౌడ్, సుధాకర్ రాజు పాల్గొన్నారు.

# ఈ నెల 10న సోమవారం ప్రజావాణి రద్దు

జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్ (ఎమ్మెల్సీ) టీచర్ కన్స్టిట్యూన్సీ ఎన్నికలు దృష్ట్యా మరియు అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్ లో భాగంగా సోమవారం (ఈ నెల 10న) ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించగలరని కోరుతూ, సోమవారం రోజు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయానికి వినతులతో రావొద్దని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## జాతీయ అంతరిక్ష సొసైటీ నిర్వహించిన లీవ్ ఇన్ హెల్తీ స్పేస్ పోటీలో నారాయణ విద్యార్థుల ప్రభంజనం




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

గ్రేటర్ వరంగల్ నక్కలగుట్ట లోని నారాయణ ఒలింపియాడ్ పాఠశాల 8వ తరగతి విద్యార్థులు నేషనల్ స్పేస్ సొసైటీ నిర్వహించిన అంతర్జాతీయ ప్రాజెక్ట్ ప్రదర్శనలో విద్యార్థుల అగర్ ప్రాజెక్ట్ అంతర్జాతీయ స్థాయిలో బహుమతి పొందారని వరంగల్ పాఠశాలల జోనల్ డివిజినల్ జనరల్ మేనేజర్ రిజ్వానాఇమ్రాన్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదకొండు దేశాలకు పైగా పాల్గొన్న ఈ పోటీలో హన్మకొండ బ్రాంచ్ నారాయణ పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం వారి ప్రతిభను చాటు తుందని, ఈ అరుదైన విజయాన్ని సాధించిన విద్యార్థులని ప్రశంసిస్తూ ఈ విజయం వెనకాల ఉపాధ్యాయుల బోధనా పటిష్టతను అలాగే విద్యార్థుల అభిరుచిని ప్రోత్సహించిన తల్లిదండ్రులని అభినందిచారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలంటే తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు పాఠశాల లోని అకాడమిక్స్ కూడా చాలా దోహద పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జోన్ రీజినల్ ఇన్చార్జి ములుపోజు శ్రీనివాసాచారి, జోనల్ కో ఆర్డినేటర్ లు సాయికృష్ణ, శ్యామల, శిరీష, ఆర్.ఎస్.టి. బాణోత్ లఖ్పతి, అకడమిక్ డీన్ మహేశ్వరపు రాజశేఖర్, ప్రాజెక్టు ఇన్చార్జి గండు వెంకన్న, మూడు పాఠశాలల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులకు బ్రేక్.. వార్తలపై ఈసీ క్లారిటీ..

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డుల కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం దరఖాస్తులు చేసుకునే అవకాశాన్ని కల్పించింది. ఇదిలా ఉంటే.. తాజాగా తెలంగాణలో కొత్త రేషన్ కార్డులకు ఎన్నికల సంఘం బ్రేక్ వేసిందని వస్తున్న వార్తలపై ఈసీ క్లారిటీ ఇచ్చింది. అలాంటిది ఏమీ లేదని.. ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని ఈసీ స్పష్టం చేసింది. ఎమ్మెల్యే ఎన్నికల కోడ్ దృష్ట్యా వాటిని తక్షణమే నిలిపివేయాలని ఎన్నికల సంఘం ఆదేశించిందని వస్తున్న వార్తలు అవాస్తమని.. మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదని వివరణ ఇచ్చింది. ఎంతో కాలంగా కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. దీంతో ప్రభుత్వం శుక్రవారం నాటి మెమోలో రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఆహార భద్రత లేదా రేషన్ కార్డు దరఖాస్తులను స్వీకరించే సేవలను ప్రారంభించాలని అన్ని మీసేవా కేంద్రాలను తెలంగాణ ప్రభుత్వం ఆదేశించింది. గత నెల 26న గ్రామసభల్లో దరఖాస్తు చేయని వారు కూడా మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని పౌరసరఫరాల శాఖ ప్రకటించింది. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్టుల్లో మార్పులు చేర్పులు వంటి వాటికి వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో మీ సేవా కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు కోసం చాలా మంది లబ్ధిదారులు వెళ్లగా.. వారికి నిరాశే మిగిలింది. ప్రజలు మీ సేవా సెంటర్ కు వెళ్లే సర్వీస్ అందుబాటులో లేదని చూపించడంతో కాస్త ఆందోళనకు గురయ్యారు. ఎందుకని మీ సేవా నిర్వాహకులకు కూడా తెలియడం లేదు. ఇదిలా ఉండగా ప్రస్తుతం తెలంగాణలో 281.70 లక్షల యూనిట్లను కవర్ చేసే 89.96 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. వీటిలో 35.51 లక్షలు రాష్ట్రం జారీ చేసిన కార్డులు కాగా.. మిగిలినవి 54.45 లక్షలు జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎన్ఎఫ్ఎస్ఎ) కార్డులు. ఆహార భద్రతా కార్డులకు అర్హత ఆదాయం, భూమి యాజమాన్యం, మరికొన్ని అంశాలపై ఆధారపడి ఉంటుంది.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## అసెంబ్లీ సాక్షిగా మాదిగలను అవమానించారు : మందకృష్ణ మాదిగ

మొదటి పేజీ తరువాయి..

పాటే నడిచిందన్నారు. తన 30 ఏళ్ల పోరాటంలో జాతి కోసం కొన్ని రోజులు కష్టపడితే సమాజంలో జరిగే అనేక కష్టనష్టాలపై పోరాటం చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్‌కు ఉందని మందకృష్ణ మాదిగ అన్నారు. సమాజంలో అట్టడుగు వర్గం నుంచి వచ్చిన తమ ఉద్యమాన్ని గుర్తించి గుండెలకు హత్తుకున్న నరేంద్ర మోదీని, ఉద్యమానికి అడుగడుగున బాసటగా నిలిచిన సమాజానికి తాను రుణపడి ఉంటానని అన్నారు. సమావేశంలో మాజీ ఎంపీ బి.వెంకటేష్ నేత, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాదరావు, బీజేపీ దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, వివిధ సంఘాల నాయకులు సాయి కృష్ణ, సుధాకర్ గండే, పిట్ట శ్రీనివాస్ రెడ్డి,పెద్దాపురం నరసింహ, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, దాసన్న తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వం మరో నిర్ణయం

### మహానాడు రోడ్డు పేరును యథాయథంగా కొనసాగించాలని నిర్ణయం

**అమరావతి,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్) :**

మహానాడు రోడ్డు పేరును యథాతథంగా ఉంచాలంటూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో దేవినేని అవినాష్ ప్రోద్బలంతో మహానాడు రోడ్డు పేరును దేవినేని రాజశేఖర్ రెడ్డి పేరుగా మార్చారు. మహానాడు పేరు కొనసాగించాలంటూ స్థానికుల నుంచి పెద్దఎత్తులో విజ్ఞప్తులు ప్రభుత్వానికి వచ్చాయి. స్థానికుల విజ్ఞప్తితో పాటు రోడ్డు చరిత్రను వివరిస్తూ మున్సిపల్ కమిషనర్‌కు విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు లేఖ రాశారు. ఈ లేఖపై స్పందించి రికార్డును పరిశీలించి, సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి మున్సిపల్ కమిషనర్ నివేదించారు. కౌన్సిల్ తీర్మానం వివాదాస్పదంగా ఉండటంతో ఆ తీర్మానాన్ని రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## మోడీపై నమ్మకంతో బిజెపి గెలుపు

### ఢిల్లీ ఫలితాలపై చంద్రబాబు వ్యాఖ్య

**అమరావతి,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్):**


ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఉన్న నమ్మకంతోనే దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దిల్లీ ఎన్నికల ఫలితాలపై ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. దిల్లీ ప్రజలు సరైన సమయంలో సరైన పార్టీని ఎన్నుకున్నారన్నారు. '1991 తర్వాత దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. ఆర్థిక సంస్కరణలను తెలుగుబిడ్డ పీవీ తీసుకువచ్చారు. 1995-2024 మధ్య మన తలసరి ఆదాయం 9 రెట్లు పెరిగింది. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుంది.. మౌలిక వసతులు వస్తాయి. తెలుగు రాష్ట్రాల్లో 3వేల డాలర్ల (సుమారు రూ.2.63 లక్షలు) తలసరి ఆదాయం ఉంది. బిహార్‌లో తలసరి ఆదాయం ఇంకా 750 డాలర్లే ఉంది. టెక్నాలజీ సాయంతో మనం ముందుకెళ్లాం. మనకు ఐటీ, మౌలిక వసతులు గేమ్‌ఛేంజర్‌గా మారాయి. సరైన సమయంలో సరైన నాయకత్వం చాలా కీలకం. సుపరిపాలన ఇస్తే మంచి రాజకీయాలకు నాంది పలికినట్టే. చాలా రాష్ట్రాలను దాటుకుని గుజరాత్ తలసరి ఆదాయం పెరిగింది. స్థిరమైన పాలన, పాలసీలు, గ్రోత్ గుజరాత్ అభివృద్ధికి కారణం. కొందరు నాయకులు సంక్షేమ కార్యక్రమాల పేరుతో అవినీతి చేస్తున్నారు. కొందరు నేతల వల్ల రాజకీయాల్లో కాలుష్యం పెరుగుతోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి

### పెండింగ్‌లో ఉన్న రూ.408.40 కోట్లు చెల్లించండి
### ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్‌కు భట్టి వినతి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సఫ్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది. వివిధ కార్పొరేషన్ల ఋణ పునర్వ్యవస్థీకరణపై ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ.208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ÷నాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ÷నాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు రావాల్సిన మొత్తానికి సంబంధించిన అంశంపైనా చర్చ సాగింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటును సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.



# ఇది ఢిల్లీ ప్రజలకు పండగ రోజే





మొదటి పేజీ తరువాయి..

అధికారం చేపట్టబోతుంది. బిజెపి కార్యాలయంలో జరిగిన విజయోత్సాహ సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు అమిత్ షా, నడ్డాలు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే ఢిల్లీ నేతలు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..ఆప్ అరాచకాలు.. ఆడంబరాలకు ఇది అంతం అన్నారు.. మూడో సారి లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించాం. మోదీ గ్యారంటీలను ఢిల్లీ ప్రజలు నమ్మారు.. షార్ట్ కట్ రాజకీయాలకు షాకిచ్చి ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. దిల్లీలో విజయం సామాన్య విజయం కాదు. వికసిత్ రాజధానిగా మార్చే అవకాశం మాకు ఇచ్చారు. దిల్లీని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటాం. మా పార్టీపై నమ్మకం ఉంచిన దిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు. దిల్లీ ప్రజలు చూపించిన ప్రేమను అనేక రెట్లు పెంచి తిరిగిస్తాం. పదేళ్ల కష్టాలు, సమస్యల నుంచి దిల్లీకి విముక్తి లభించింది. పదేళ్లపాటు దిల్లీని అహంకారంతో పరిపాలించారని అన్నారు. ఇక నుంచి దిల్లీలో వికాస్, విజన్, విశ్వాస్ నినాదాలతో పరిపాలన. దిల్లీ విజయానికి కష్టపడిన కార్యకర్తలకు అభినందనలు. నిజమైన విజేతలు దిల్లీ ప్రజలే. అడ్డదారుల్లో వచ్చిన వారికి ప్రజలు షాక్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా 3 సార్లు మొత్తం సీట్లు మాకే ఇచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కారుపై ఇక్కడి ప్రజలు నమ్మకం ఉంచారు. హరియాణా, మహారాష్ట్రలో కూడా గొప్ప విజయం సాధించాం అన్నారు. దిల్లీ మామూలు నగరం కాదు.. మినీ భారత్. దిల్లీలో గెలిచామంటే దేశమంతా భాజపాను దీవించినట్లే. దిల్లీ అభివృద్ధికి నాది గ్యారెంటీ. మెట్రో పనులు ముందుకెళ్లకుండా ఆప్ నేతలు అడ్డుకున్నారు. ఆయుష్మాన్ భారత్ లాభం దిల్లీ ప్రజలకు దక్కకుండా చేశారు. దిల్లీలో అభివృద్ధికి ఎవరు అడ్డు పడుతున్నారో ప్రజలు గ్రహించారు. అన్నీ ఆలోచించే ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకున్నారు. దిల్లీ అభివృద్ధి కోసం పగలు, రాత్రి పనిచేస్తాం. పూర్వాంచల్ ప్రజల ప్రేమ, విశ్వాసం ఎప్పటికీ మరిచిపోలేం. ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చు. మన పనితీరు చూసే అనేక రాష్ట్రాల్లో మళ్లీ మనకే అధికారం కట్టబెట్టారు. హరియాణాలో సుపరిపాలనకు నాంది పలికాం. మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలా అండగా ఉన్నాం. ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారు. సుపరిపాలన ఫలాలు పేదలు, మధ్యతరగతి ప్రజలకు దక్కాయి. దిల్లీ మెట్రోను మొట్టమొదట మేమే ప్రారంభించాం. అనేక నగరాల్లో విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తున్నాం. దిల్లీని వాయుకాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పీడిస్తున్నాయి. దిల్లీని సరికొత్త ఆధునిక నగరంగా మారుస్తాం' అని మోదీ హామీ ఇచ్చారు. ఇక కాంగ్రెస్ జీరోతో పోటీ పడిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గతకొంతకాలంగా హిందూగా నటించే ప్రయత్నం చేసి భంగపడ్డారని అన్నారు. దిల్లీలో చరిత్రాత్మక విజయం సాధించాం. ఈ విజయం కోసం కార్యకర్తలు ఎంతో కృషి చేశారని, వారికి కృతజ్ఞతలని అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. మోదీ నేతృత్వంలో పార్టీ వరుస విజయాలు సాధిస్తోంది. దిల్లీ ప్రజలు మా పార్టీపై విశ్వాసం ఉంచారు. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లోనూ దిల్లీ ప్రజలు మా వెంట ఉన్నారు. 7 లోక్‌సభ సీట్లలోనూ మా పార్టీని గెలిపించారు. పేదలు, బలహీనవర్గాల జీవితాల్లో మార్పు తేవడమే మోదీ లక్ష్యం. దిల్లీలో సుపరిపాలన అందించేందుకు కట్టుబడి ఉన్నాం. దిల్లీ ప్రజలు సురక్షితమైన తాగునీరు, మంచి రహదారులు కోరుకుంటున్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీ.. అబద్ధాలు ఆడే పరిశ్రమ లాంటిదని ఎద్దేవా చేశారు.

## కేజ్రీవాల్‌కు యమునా శాపం తగిలింది

### భాజపా ఎంపీ మనోజ్ తివారీ విమర్శలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్):**

దేశ రాజధాని దిల్లీలో జరిగిన ఎన్నికల ఫలితాల్లో భాజపా తిరుగలేని ఆధిక్యం సాధించింది. ఆధిక్యాల్లో మ్యాజిక్ ఫిగర్ దాటి జోరు ప్రదర్శించింది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ , మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా పరాజయం పాలయ్యారు. వెనుకంజలో ఉన్న ఆప్‌పై కాషాయ పార్టీ విమర్శలు గుప్పిస్తోంది. యమునా నది శాపం తగలడం వల్లే వారు ఓడిపోయారంటూ వ్యాఖ్యానించింది. కేజ్రీవాల్ ప్రజలకు తీరని ద్రోహం చేశారు. మంచి నీటికి బదులుగా మద్యం పంపిణీ చేశారు. యమునా నది శాపం వారికి తగిలింది. కాంట్రాక్టు కార్మికులు, ఉపాధ్యాయులు జీవితాలను అతలాకుతలం చేశారు. బస్సు డ్రైవర్లను తొలగించి.. వారి పెన్షన్‌ను నిలిపివేశారు. ఆయుష్మాన్ భారత్ ప్రయోజనాలను ప్రజలకు అందనివ్వకుండా అడ్డుపడ్డారు. భాజపా ప్రభుత్వం ఏర్పాటుచేశాక.. తొలి కేబినెట్ సమావేశంలో ఆరోగ్య పథకాల అమలుపై దృష్టిసారిస్తుంది' అని భాజపా ఎంపీ మనోజ్ తివారీ పేర్కొన్నారు. 'మా పార్టీ యమునా నదిని పరిశుభ్రంగా మారుస్తుంది. ప్రజలు ఎప్పుడు కావాలంటే అప్పుడు నదీ తీరాలకు వెళ్లేలా సౌకర్యాలు కల్పిస్తుంది. నీటిలో మునిగేలా శుభ్రపరుస్తాం. దిల్లీ సీఎం అభ్యర్థి అంశంపై భాజపా అతిత్వరలో నిర్ణయం తీసుకుంటుంది. 20 ఏళ్ల పాటు ప్రభుత్వాన్ని నడిపించే సామర్థ్యం ఉన్న వ్యక్తినే నియమించే అవకాశం ఉంటుంది. ఇక కేజ్రీవాల్ పంజాబ్‌కు పారిపోక తప్పదు' అని ఎద్దేవా చేశారు. న్యూదిల్లీ అసెంబ్లీ స్థానంలో భాజపా అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ చేతిలో ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ పరాజయం పాలయ్యారు. జంగ్‌పురలో మనీశ్ సిసోదియా ఓడిపోయారు. ఈ స్థానంలో భాజపా అభ్యర్థి తర్వీందర్‌సింగ్ గెలిచారు. మరోవైపు, కాషాయ పార్టీ అభ్యర్థి రమేశ్ బిధూరిపై స్వల్ప తేడాతో సీఎం ఆతిశీ విజయం సాధించింది. ముందునుంచి వెనకంజలో కొనసాగిన ఆతిశీ.. చివరి రౌండ్‌లో పుంజుకున్నారు.

## ఢిల్లీ ప్రజలు అభివృద్ధి కోసం బిజెపికి ఓటేశారు

### వారికి సెల్యూట్ చేస్తున్నా...ప్రధాని మోడీ వెల్లడి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్):**

ఢిల్లీ ఓటర్లు అభివృద్ధి కోరుకుంటున్నారని, అందుకే బిజెపికి పట్టం కట్టారని, ఇక అభివృద్ధి బాధ్యత తమదని ప్రధాని మోడీ అన్నారు. 27 ఏళ్లపాటు కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీపార్టీ పాలన చూసిన దిల్లీ ఓటర్లు ఈసారి భాజపా కు అవకాశం ఇచ్చారు. కమలం పార్టీకి భారీ విజయాన్ని కట్టబెట్టారు. అందుకుగానూ ప్రధాని మోదీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. దిల్లీ ఓటర్లకు సెల్యూట్ అంటూ ఎక్స్ వేదికగా సంతోషం వ్యక్తంచేశారు. భాజపాకు చరిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టిన సోదరసోదరీమణులకు అభినందనలు తెలియజేశారు. ఇక అభివృద్ధి తమ గ్యారంటీ అన్నారు. 'అభివృద్ధి, సుపరిపాలన విజయం సాధించాయి. ఈ భారీ విజయం కోసం నిర్విరామంగా పనిచేసిన కార్యకర్తల పట్ల గర్వంగా ఉంది. దిల్లీ అభివృద్ధికి, ప్రజల జీవితాలు మెరుగుపరచడానికి అహర్నిశలు శ్రమిస్తామని హామీ ఇస్తున్నాం. అలాగే భారత్ అభివృద్ధిలో దిల్లీ ముఖ్యపాత్ర పోషించనుంది. ఇక్కడ ప్రజలకు సేవ చేయడానికి అంకితభావంతో ముందుకు వెళతాం' అని మోదీ తన పోస్టులో పేర్కొన్నారు. 70 స్థానాలున్న దిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న ఎన్నికలు జరిగాయి. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో దిల్లీ ఓటర్లు భాజపాకు పట్టం కట్టారు. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ దాటేసింది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలకు భాజపా గండికొట్టింది.

## కువైట్ వేధింపులు తాళలేకపోతున్నా

### రక్షించాలని మంత్రికి వేడుకోలు

**అమరావతి,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్) :**

ఉపాధి కోసం కువైట్ వెళ్లి పని ప్రదేశంలో తాను పడుతున్న ఇబ్బందులను బాధితురాలు తెలిపింది. బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశం కువైట్‌కు వెళ్లిన ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది 'నన్ను చాలా ఇబ్బందులు పెడుతున్నారు.. కాపాడండి' అంటూ వీడియోలో వాపోయింది. చాలీచాలని జీతాలతో బతుకుభారంగా మారిన కొందరు సగటు జీవుల కష్టాల కడలి నుంచి గట్టెక్కడానికి ఎడారి దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్నారు. ఇబ్బందుల్లో ఉన్నామంటూ బాధితులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్నారు. తాజాగా కోనసీమ జిల్లాకు చెందిన మహిళ వీడియో అందరినీ కదిలిస్తోంది. బతుకుదెరువునకు కువైట్ వెళ్లిన ఓ మహిళకు అగచాట్లు తప్పలేదు. తనను ఓ గదిలో బంధించి చిత్రహింసలు పెడుతున్నారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తన ఏజెంట్ తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని తెలిపింది. తనను కువైట్ తీసుకెళ్లిన ఏజెంట్ పెట్టే బాధలు భరించలేక స్వదేశానికి రప్పించేలా ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకోవాలని వేడుకుంటూ ఆ మహిళ వీడియో విడుదల చేసింది. కోనసీమ జిల్లా మండపేటకు చెందిన అమ్ములు ఆరు నెలల క్రితం ఓ ఏజెంట్ ద్వారా కువైట్‌కు వెళ్లింది. అక్కడ ఇళ్లలో పని చేసేందుకు ఓ ఏజెంట్ బాధితురాలని నియమించాడు. అక్కడ ఇళ్లలో పరిమితికి మించి పనులు చెప్పడంతో బాధిత మహిళ ఆ పనులు చేయలేకపోయింది. పనిలో నుంచి తీసేసి రూ.2 లక్షలు కట్టే వరకు వదిలేది లేదని ఆ ఏజెంట్ గదిలో బంధించాడు. తన పరిస్థితిని వివరిస్తూ కాకినాడ జిల్లా ఉప్పాడలోని తన కోడలు దుర్గకు ఆ మహిళ వీడియో పంపించింది. ఈ వీడియో చూసిన వారు బంధుమిత్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత మహిళను స్వదేశానికి తీసుకు వచ్చేలా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్తున్న తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఏజెంట్ల చేతిలో మోసపోతున్నారు. మరికొందరేమో పని ప్రదేశంలో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఉపాధి పేరుతో ఆయా దేశాలకు తీసుకెళ్లిన తర్వాత పని ఇప్పించకపోవడం, లేదా ఎవరూ చేయలేని అతికష్టమైన పనులను అప్పగిస్తూ బాధితులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్న ఘటనలు ఇటీవల కాలంలో ఎక్కువ అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు కువైట్, మస్కట్, సౌదీ వెళ్లి అక్కడ మోసపోయి.. దేశం కాని దేశంలో ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా, ఉపాధికోసం కువైట్‌కు వెళ్లి.. అక్కడ నరకయాతన అనుభవిస్తోన్న కొంతమంది బాధితులను ఏపీ ప్రభుత్వం క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చింది. అలాగే కోనసీమ జిల్లా మండపేటకు చెందిన అమ్ములు అనే మహిళ కూడా పనిచేసే చోట తాను ఎదుర్కొంటున్న ఇబ్బందులను వీడియో ద్వారా వివరించింది. స్వస్థలానికి సురక్షితంగా తీసుకురావాలని వీడియోలో వేడుకుంది. కాగా, ఇటీవల తెలుగు రాష్ట్రాలకు చెందిన బాధితులు ఎడారిలో తమ కష్టాలను వివరిస్తూ రక్షించాలని వేడుకున్న ఘటనలు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే.

## రవాణాశాఖ కార్యాలయ ప్రక్షాళనపై ప్రభుత్వం దృష్టి

**హైదరాబాద్,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్):**

వరంగల్ రవాణా శాఖ కార్యాలయ ప్రక్షాళనపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. డీటీసీ శ్రీనివాస్ ఇళ్లల్లో ఏసీబీ దాడులు, అరెస్టు తర్వాత మరో అధికారిపై చర్యలు తీసుకుంది. తాజాగా వరంగల్ డీటీఓ లక్ష్మిపై బదిలీ వేటు వేసింది. హైదరాబాద్‌లోని కమిషనర్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించింది. ఎంవీఐ శోభన్ బాబును వరంగల్ ఇంఛార్జ్ డీటీఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ (డీటీసీ) పుప్పాల శ్రీనివాస్ ఇళ్లల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించి ఆదాయానికి మించి ఆస్తులున్నాయని గుర్తించి అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు బిజెపి ఘన విజయం ఆమ్ ఆద్మీ పార్టీ పరాజయం



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బిజెపి చారిత్రక విజయం సాధించింది 27 సంవత్సరాల తర్వాత బిజెపి ఢిల్లీలో అధికారంలోకి వచ్చింది ఢిల్లీలో 70 అసెంబ్లీ స్థానాల్లో బిజెపి 48 స్థానాల్లో విజయం సాధించింది మరోవైపు ఆమ్ ఆద్మీ పార్టీ 22 స్థానాలకు పరిమితమైంది. కమలం పువ్వు వికసించగా ఆమ్ ఆద్మీ పార్టీ ని ప్రజల మద్దతును కోల్పోయి గోరా పరా విజయాన్ని చవిచూసింది గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఢిల్లీ ప్రజలు బిజెపిని విశ్వసించి అధికారం అప్పగించారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తన నియోజకవర్గమైన న్యూఢిల్లీ స్థానంలో ఓటమి చెందారు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని చెప్పుకున్నప్పటికీ ప్రభుత్వ పరిపాలన వైఫల్యాలు, అభివృద్ధి దిశగా తీసుకున్న చర్యలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరిగినట్లు ఈ ఫలితాలు చూస్తే మనకు స్పష్టం చేశాయి. దీంతో ఆమ్ ఆద్మీ పార్టీ కి ప్రజల మద్దతును కోల్పోయింది. బిజెపి తన ప్రచారంలో శక్తివంతమైన నాయకత్వాన్ని మరియు జాతీయ వృద్ధిని అలాగే ప్రజా సంక్షేమాన్ని ప్రధాన అంశాలుగా తీసుకొని ప్రచారంలోకి ముందుకు సాగింది. మధ్యతరగతి వ్యాపార వర్గాలు యువత మహిళలు భాజపా వైపు మొగ్గు చూపారు, ముఖ్యంగా మహిళలకు వృద్ధులకు మరియు యువతకు హార్థిక సహాయం వంటి వాగ్దానాలు బిజెపి విజయానికి దోహదం చేశాయి. ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వం పథకాలు అలాగే ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సురక్షితమైన పాలనకు ప్రజలు ఓట్లు వేసి నట్లు ఈ ఫలితాలు కనిపిస్తున్నాయి. ఈ ఫలితాలు జాతీయ రాజకీయాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది బిజెపి విజయంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన రాజకీయ స్థితిని మరింత బలోపేతం చేసుకునే అవకాశం ఉంది అలాగే ఈ వచ్చే లోకసభ ఎన్నికల్లో ఫలితాల ప్రభావం చూపుతాయి. మరోవైపు ఆమ్ ఆద్మీ పార్టీ తన పరాజయంపై సమీక్ష నిర్వహించి భవిష్యత్తులో మరింత బలోపేతంగా ముందుకు రావాలని లక్ష్యంగా పెట్టుకుంది వచ్చే ఎన్నికలలో ఆమ్ ఆద్మీ పార్టీపై ప్రజల నమ్మకం ఎంతవరకు నిలుస్తుంది అనేది ఆసక్తికరంగా మనం చూడాల్సిన అవసరం ఉంది. ఈ ఎన్నికల ఫలితాలు ఢిల్లీ రాజకీయ భవిష్యత్తును మాత్రమే కాదు దేశవ్యాప్తంగా వచ్చే ఎన్నికలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. బిజెపి విజయంతో దేశ రాజకీయ వాతావరణంలో మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. దేశ రాజధాని ఢిల్లీనీ అభివృద్ధి తీర్చిదిద్దే బాధ్యత నూతన ప్రభుత్వం పై ఉన్నదని వరిపల్లి అనిల్ కుమార్ బిఏ (ఎంఏ పొలిటికల్ సైన్స్) స్టేట్ యూత్ ప్రెసిడెంట్ (సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా) అన్నారు.



# ఢిల్లీ పీఠంపై కమలదళం

**ఇక డబుల్ ఇంజిన్ సర్కార్‌కు రంగం సిద్ధం**
**ఆప్‌ను ఊడ్చి పారేసిన రాజధాని ఢిల్లీ ప్రజలు**
**జైలుకెళ్లిన ఆప్ నేతలంతా ఓటమి**
**పర్వేశ్ సింగ్ వర్మ చేతిలో కేజ్రీవాల్ పరాజయం**
**చివరి రౌండులో బయటపడ్డ సిఎం అతిషి**
**ఖాతా కూడా తెరవని కాంగ్రెస్ పార్టీ**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్):**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర పరాజయం పాలైంది. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ విరామం తరవాత బిజెపి అక్కడ అధికారం చేపట్టబోతోంది. అవినతిని ఏద్చేస్తానంటూ గద్దెనెక్కిన ఆప్‌ను ప్రజలు ఊడ్చి అవతల పడేశారు. ఈ నెల 5న జరిగిన ఎన్నికలకు సంబంధించి శనివారం ఓట్ల లెక్కింపు జరిగింది. 70 సీట్లకు గాను బిజెపి మ్యాజిక్ ఫిగర్‌ను దాటి 47 సీట్లలో ఆధిక్యం ప్రదర్శించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలే కౌంటింగ్‌లో కనిపించాయి. కాంగ్రెస్ ఎక్కడా ఖాతా తెరవలేదు. పోటీ బిజెపి, ఆప్ మద్యే జరిగినట్లు ఫలితాలు వెల్లడించాయి. మొత్తంగా డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడబోతోంది. ఫలితాలపై బిజెపి హర్షం వ్యక్తం చేయగా, ప్రజల తీర్పును స్వాగతిస్తున్నట్లు అరవింద్ కేజ్రీవాల్ప్రకటించారు. ఇకపోతే ఫలితాల తీరును గమనిస్తే..ముఖ్యంగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఎఫెక్ట్ ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ఆప్ కీలక నేతలంతా ఒక్కొక్కరుగా ఓటమి పాలయ్యారు. ఆప్ అధినేత అరవింద్ కేజీవ్రాల్ సహా మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సోమనాథ్ భారతి వంటి కీలక నేతలు ఓడిపోయారు. లిక్కర్ స్కామ్‌లో జైలుకెళ్లిని కేజీవ్రాల్, సిసోడియా, సత్యేందర్ జైన్ ఓడిపోవడం గమనార్హం. సాధారణంగా జైలుకు వెళ్లి వచ్చిన ఏ నాయకుడికైనా సానుభూతి వస్తుంది, అయితే ఢిల్లీ ఓటర్లు మాత్రం లిక్కర్ స్కామ్‌లో వీరి హస్తం ఉందని భావించినట్లు ఉన్నారు. అందుకే ముగ్గురిని కూడా చావుదెబ్బ తీశారు. తనను కావాలనే బీజేపీ టార్గెట్ చేస్తోందని కేజీవ్రాల్ పదేపదే ఆరోపించినప్పటికీ ఢిల్లీ ఓటర్లు నమ్మలేదు. లిక్కర్ స్కామ్‌కి తోడు శీష్ మహల్, ప్రభుత్వ వ్యతిరేకత, మధ్య తరగతి వర్గాలు బీజేపీ వైపు వెళ్లడం ఇవన్నీ ఆప్ ఓటమికి కారణమని చెప్పవచ్చు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌ని విచారిస్తున్న సీబీఐ, ఈడీలు ఈ కేసులో ఆప్ నేతల్ని అరెస్ట్ చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన కేజీవ్రాల్ తన పదవికి రాజీనామా చేసి, అతిశీ మార్లెనాకు ఢిల్లీ పగ్గాలు అప్పగించి, అనధికార సీఎంగా పనిచేశారనే వాదనలు ఉన్నాయి. అయితే, తన నిజాయితీని ఢిల్లీ ప్రజలు నమ్ముతారని, మళ్లీ తననే అధికారంలోకి తీసుకువస్తారని కేజీవ్రాల్ భావించారు. తన నిజాయితీకి అసెంబ్లీ ఎన్నికలు రెఫరెండం అని, తనను కాపాడే బాధ్యత ఢిల్లీ ఓటర్లదే అని సెంటిమెంట్ కామెంట్స్ చేశారు. అయినా కూడా జైలుకు వెళ్లి వచ్చిన ముగ్గురు నేతలకు ఓటమి తప్పలేదు. ఇకపోతే కేజ్రీవాల్‌ను మాజీ సిఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడు బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఓడించి సంచలనం సృష్టించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో దిల్లీ ఓటర్లు భాజపాకు పట్టం కట్టారు. ఘన విజయాన్ని అందించారు. కమలదళం హోరులో.. గత మూడు పర్యాయాలు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కొట్టుకుపోయింది. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ (36)ను దాటి 43 స్థానాల్లో విజయం సాధించింది. మరో 5 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. అంటే 48 స్థానాల్లో కమలం హవా కనబర్చింది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలకు భాజపా గండికొట్టింది. అంతేకాదు.. ఆప్ అధినేత కేజీవ్రాల్ సహా పలువురు పార్టీ పెద్దలకూ ఓటమి తప్పలేదు. ఫలితాల్లో ఆప్ 19 చోట్ల విజయం సాధించింది. మరో 3 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. మొత్తంగా 22 స్థానాలకు పరిమితమైంది. ఇక, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లోనూ ఏ మాత్రం ప్రభావం చూపించలేక పోయింది. కనీసం ఒక్క స్థానంలోనూ ఆధిక్యం సాధించలేకపోయింది. దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ కేజీవ్రాల్ న్యూదిల్లీ స్థానం నుంచి ఓటమి చవిచూశారు. భాజపా అభ్యర్థి పర్వేశ్ వర్మ చేతిలో 4,089 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఇదే స్థానంలో పోటీ చేసిన మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్‌కు 4,568 ఓట్లు రావడం గమనార్హం. దిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా జంగ్‌పురాలో విజయం దక్కలేదు. తన సమీప భాజపా అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో కేవలం 675 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ.. కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆది నుంచి వెనుకంజలో ఉన్న ఆమె చివరి రౌండ్లలో అనూహ్యంగా పుంజుకున్నారు. భాజపా అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆప్ సీనియర్ నేత సత్యేంద్ర జైన్ షాకూరి బస్తీలో ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి కర్నాల్ సింగ్ 20,998 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాష్ స్థానంలో పరాజయం పాలయ్యారు. ఈ స్థానంలో భాజపా నాయకురాలు శిఖా రాయ్ 3,188 ఓట్ల తేడాతో నెగ్గారు. బిజ్వాసన్ నియోజకవర్గం నుంచి భాజపా నేత కైలాశ్ గెహ్లోత్ విజయం సాధించారు. తన సమీప ఆప్ అభ్యర్థి సురేందర్ భరద్వాజ్‌పై 9,833 ఓట్లతో గెలుపొందారు. భాజపా నేత అర్విందర్ సింగ్ లవ్లీ గాంధీ నగర్‌లో విజయం సాధించారు. ఆప్ అభ్యర్థిపై 12,748 ఓట్ల మెజార్టీతో నెగ్గారు.

# ఢిల్లీ విజయంతో ఎపిలో బిజెపి సంబరాలు

**జైలుపార్టీకి చరమగీతం పాడారన్న శ్రీనివాసవర్మ**

**అమరావతి,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్):**

దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించడంతో ఏపీలోని పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. 27 ఏళ్ల తర్వాత దిల్లీ పీఠం కైవసం చేసుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. 'దిల్లీ గడ్డ భాజపా అడ్డా' అంటూ నినాదాలు చేశారు. విజయవాడలోని భాజపా కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు షేక్ బాజీ, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు. సామాన్యుల పార్టీగా ప్రారంభమై.. అవినీతి ఊబిలో కూరుకుపోయిన ఆప్ పార్టీకి అన్ని వర్గాల ఓటర్లు గుణపాఠం చెప్పారని అన్నారు. అవినీతి, కుంభకోణాలు, వారసత్వ, జైలు పార్టీలకు దిల్లీ ప్రజలు చరమగీతం పాడారని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కమలం జెండా ఎగరేయడమే లక్ష్యంగా పనిచేసిన అందరినీ 'ఎక్స్' వేదికగా ఆయన అభినందించారు. లక్ష్య సాధనలో అఖండ విజయం సాధించిన విజేతలకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. దిల్లీలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం ప్రజలకే చెందుతుందని ఆ పార్టీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. ప్రజలంతా నిబద్ధతతో శ్రమించి భాజపాను గెలిపించారని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. సుపరిపాలన, మౌలిక వసతుల కల్పన, కాలుష్య రహిత యమునను ప్రజలంతా ఆశించారని, పేదలకు ఇళ్లు, శుభ్రమైన తాగునీటి వసతులను కోరుకున్నారని అన్నారు. కులమతాలు, వర్గాలకు అతీతంగా ప్రజలంతా భాజపాపై తిరుగులేని విశ్వాసం ఉంచారని తెలిపారు. దిల్లీ ప్రజలు, భాజపా కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థి బంగారు భవితకు ప్రాథమిక విద్యే పునాది


**పాఠశాల విద్యలో 1, 2 తరగతులు చాలా కీలకమైనవి**
**ఆహ్లాదకర వాతావరణాన్ని ఉపాధ్యాయులు పెంపొందించాలి**
**ఫౌండేషనల్ లిటరసీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్) :**

పాఠశాల విద్యలో 1, 2 తరగతులు చాలా కీలకమైనవని.. విద్యార్థి బంగారు భవితకు ప్రాథమిక విద్యే పునాదని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు.. చిన్నారులకు సమగ్ర నైపుణ్యాలను అందించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేయడంలో భాగంగా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నగరంలోని మేరీస్ స్టెల్లా కాలేజీలో జరుగుతున్న ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ లక్ష్మీశ పరిశీలించారు. 5వ బ్యాచ్‌గా 418 మంది ఉపాధ్యాయులకు ఈ నెల 3న శిక్షణ ప్రారంభం కాగా శనివారం చివరిరోజు కార్యక్రమానికి కలెక్టర్ హాజరై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులే చిన్నారులకు రోల్ మోడల్స్ అని.. విద్యా నైపుణ్యాలతో పాటు ఉన్నత విలువలు, సత్ప్రవర్తన, క్రమశిక్షణనూ పెంపొందించేలా, ఎలాంటి భయం లేకుండా సందేహాలపై ప్రశ్నలు అడిగి, నివృత్తి చేసుకునేలా తరగతి గదిలో ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పరచాలన్నారు. పేదరికం అడ్డంకులను తొలగించుకుంటూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగిన మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని చిన్నారులు రోజువారీ అభ్యసన కార్యక్రమాల్లో కొత్త ఉత్సాహంతో పాల్గొనేలా చూడాలని సూచించారు. మూడో తరగతి పూర్తిచేసే నాటికి నిర్దిష్ట స్థాయిలో చిన్నారులు చదవడం, రాయడం, గణిత సామర్థ్యాలను పెంపొందింపజేయాలనే ప్రధాన లక్ష్యంతో అత్యున్నత ప్రమాణాలతో ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఆరంభ దశలో చిన్నారుల సమగ్రాభివృద్ధికి దోహదం చేసే తరగతిగది ప్రణాళికల రూపకల్పనకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో డీఈవో యూవీ సుబ్బారావు, సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నాగచందర్ రావుకు డాక్టరేట్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



కాకతీయ విశ్వవిద్యాలయ ఇంగ్లీష్ విభాగ పరిశోధకుడు పి.నాగచందర్ రావుకు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్తోరాటే ప్రకటించారు, డాక్టర్ పి.నాగచందర్ ట్రిస్ట్ విత్ ఇండియా : ఎ స్టడీ ఆఫ్ నైపాల్స్ ఇండియా ట్రావెలాగ్స్ అనే అంశం పై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య జి.దామోదర్ పర్యవేక్షణలో పూర్తీ చేసారు, దెందుకూరు గ్రామం, మధిర మండలం, ఖమ్మం జిల్లాకు చెందినా డాక్టర్ పి.నాగచందర్ ప్రస్తుతం మంచేరియాల్ జిల్లా చెన్నూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ కాలేజీ ప్రిన్సిపాల్ గా పని చేస్తున్నారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ పి. నాగచందర్ ను అబినందించారు.

# కొత్త రేషన్ కార్డు దరఖాస్తులకు బ్రేక్ అంటూ ప్రచారం

**అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని ఇసి వివరణ**

**హైదరాబాద్,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్):**

కొత్త రేషన్ కార్డులు, కొత్త రేషన్ కార్డుల్లో చేర్పులు, మార్పులకు అవకాశం కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఎన్నికల కమిషన్ బ్రేక్ వేసిందన్న ప్రచారంతో గందరగోళం నెలకొంది. మీ సేవలో దరఖాస్తు చేసుకునే అవకాశానికి ఇసి బ్రేక్ వేసింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 41 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించిన విషయం తెలిసిందే.. కొత్త రేషన్ కార్డులు, పాత కార్డుల్లో మార్పులు చేర్పులకు మీ సేవా ద్వారా దరఖాస్తులు పెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇది నిరంతర ప్రక్రియ అని అర్హులు దరఖాస్తు చేసుకోవాలని శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా ఇసి బ్రేక్ వేసిందని వార్తలు ప్రచారం జరిగాయి. గతంలో ప్రజాపాలన సదస్సులు ఇటీవల జరిగిన గ్రామ, వార్డు సభల్లో భారీగా దరఖాస్తులు అందాయి. హైదరాబాద్ ప్రజాభవన్‌తో పాటు జిల్లాల్లో ప్రజావాణి కార్యక్రమం లోనూ దరఖాస్తులు వస్తున్నాయి. మీసేవ కేంద్రాల్లో దరఖాస్తులు స్వీకరించాలని డుప్లికేట్ లేకుండా అర్హులకు అందేందుకు వీలుంటుందని పౌరసరఫరాల శాఖ పేర్కొంది. అయితే తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి బ్రేక్ వేసినట్లు వస్తున్న వార్తలు, సోషల్ మీడియాలో ప్రచారంపై ఎన్నికల సంఘం వివరణ ఇచ్చింది. అలాంటిది ఏమీ లేదని.. కొత్త రేషన్ కార్డుల జారీపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని స్పష్టం చేసింది. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలపై ఎలాంటి ఆంక్షలు విధించలేదని.. మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదని వివరణ ఇచ్చింది. మీ సేవ ద్వారానే రేషన్ కార్డుల్లో పేర్ల చేర్పులు, మార్పులు చేసుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది. కానీ అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లను మాత్రం చేయలేదు. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు కోసం ప్రజలు మీ సేవ సెంటర్‌కు వెళ్తే ఆ సర్వీసు అందుబాటులో లేదని చూపిస్తున్నది.

# ట్రంప్ ఆదేశాలకు చుక్కెదురు

**ఉద్యోగుల సెలవుపై ఆర్డర్‌కు కోర్టు బ్రేక్**

**న్యూయార్క్,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్):**

ప్రపంచంలోని అతిపెద్ద సహాయ సంస్థ అయిన 'అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ' లోని ఉద్యోగులను సెలవుపై పంపిస్తూ అధ్యక్షుడు ట్రంప్ జారీ చేసిన సంగతి ఆదేశాలకు తాజాగా బ్రేక్ పడింది. అమెరికాలోని ఫెడరల్ న్యాయమూర్తి కార్ల్ నికోల్స్ ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ట్రంప్ నిర్ణయంతో విదేశాలలోని యూఎస్ఏఐడీ ఉద్యోగులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అసోసియేషన్, అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఉద్యోగులు వాదించారు. ఈ వాదనలతో కోర్టు ఏకీభవించింది. దీంతో ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేస్తునట్లు జడ్జి పేర్కొన్నారు. అంతేకాక.. ఇప్పటికే సెలవులో ఉన్న యూఎస్ఏఐడీ సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు 'యూఎస్ఏఐడీని మూసివేయాలి' అంటూ ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా రాసుకొచ్చారు. యూఎస్ఏఐడీలో 10 వేల మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని సూచిస్తున్నారు. కేవలం 294 మంది మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అందులోభాగంగా 30 రోజుల్లోగా వారంతా ఇళ్లకు తిరిగి వెళ్లాలని ఆదేశించారు. ఆదేశాలకు ముందు ఈ సహాయ సంస్థను తీవ్రవాద ఉన్మాదులు నడుపుతున్నారని, వాళ్లందరినీ వెళ్లగొట్టేస్తానని ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అటు డోజ్ విభాగ సారథి, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా దీనిపై మాట్లాడుతూ.. యూఎస్ఏఐడీ నేరగాళ్ల సంస్థ అని ఆరోపించారు. దాదాపు 120 దేశాలకు మానవతా దృక్పథంతో సహాయం చేయడానికీ, ఆ దేశాల అభివృద్ధికీ, భద్రతకూ నిధులు సమకూర్చడానికీ యూఎస్ఏఐడీను నెలకొల్పారు. ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది.

# అప్పు తీసుకుని బెదిరిస్తున్న జనసేన నేత

**జనసేన నేతపై ఓ మహిళ సెల్ఫీ వీడియో**

**తిరుపతి,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్):**

తిరుపతి జనసేన ఇన్‌చార్జ్ కిరణ్ రాయల్ అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చిందో మహిళ. తన వద్ద కోటి రూపాయిలకు పైగా అప్పు తీసుకోవడమే కాకుండా తనను బెదిరిస్తున్నాడని లక్ష్మి అనే మహిళ పేర్కొంది. ఈ మేరకు ఓ సెల్ఫీ వీడియో విడుదల చేసింది. తాను అప్పు చేసి నగలు తాకట్టు పెట్టి ఆ మొత్తాన్ని ఇచ్చానని స్పష్టం చేసింది. 'నావద్ద నుంచి తిరుపతి జనసేన ఇన్‌చార్జ్‌గా ఉన్న కిరణ్ రాయలఅనే వ్యక్తి కోటి 20 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. అప్పు తీర్చమని అడిగితే తన పిల్లల్ని చంపుతానని బెదిరిస్తున్నాడు. నేను కూడా అప్పు చేయడమే కాకుండా ఉన్న నగల్ని తాకట్టు పెట్టి ఆ డబ్బును తెచ్చాను. రూ. 30 లక్షలు ఇచ్చేందుకు బాండ్స్, చెక్ రాసిచ్చాడు. నన్ను బెదిరించి, భయపెట్టి వీడియో తీసుకున్నారు. నాకు అప్పులు ఇచ్చిన వాళ్ల వద్ద నుంచి ఒత్తిళ్లు ఎక్కువ అయ్యాయి. నాకు చావే శరణ్యం' అంటూ సెల్ఫీ వీడియో విడుదల చేసింది లక్ష్మి అనే మహిళ. తనకు ఆత్మహత్యే శరణ్యమంటూ ఆవేదన వ్యక్తం చేసింది. కాసేపటికే ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ప్రస్తుతం ఆమెకు తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

# విస్తృత జనజాగృతితో నవోదయానికి కృషిచేద్దాం




**ఎ.కొండూరు కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో అవగాహన**
**సమన్వయ శాఖల అధికారులతో ప్రత్యేక బృందం ఏర్పాటు**
**ప్రచార సామగ్రితోపాటు డిజిటల్ మెటీరియల్ రూపొందించాలి**
**సీకేడీ నివారణ, నియంత్రణ సమన్వయ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్) :**

ఎ.కొండూరు కిడ్నీ వ్యాధుల ప్రభావిత ప్రాంతాల్లో వైద్య ఆరోగ్యశాఖ.. వివిధ శాఖల సమన్వయంతో విస్తృత జనజాగృతి కార్యక్రమాలు నిర్వహించాలని, కార్యక్రమాల నిర్వహణ, పర్యవేక్షణకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. నివారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన ఎ.కొండూరు కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో నివారణ, నియంత్రణ పరంగా భవిష్యత్తు కార్యాచరణపై సమన్వయ సమావేశం జరిగింది. క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ) కేసులపై ఈ ఏడాది జనవరి 18న జీజీహెచ్‌లో స్పెషలిస్టు వైద్యులతో పాటు గ్రామీణ నీటి సరఫరా, డా. ఎన్‌టీఆర్ వైద్య సేవ, వ్యవసాయం, డ్రగ్ కంట్రోల్, ఎక్సైజ్, కాలుష్య నియంత్రణ తదితర శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో చర్చించిన అంశాలు, వచ్చిన సూచనలపై తాజా సమావేశంలో చర్చించి, ఇకపై చేయాల్సిన పనులపై మార్గనిర్దేశనర చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీల్చే గాలిలో యురేనియం, కాడ్మియం, ఆర్సినిక్ తదితర ఆనవాళ్లు ఏమైనా ఉన్నాయా? అనేదాన్ని నిర్ధారించేందుకు 20 రోజుల్లోగా పరీక్షలు నిర్వహించాలని కాలుష్య నియంత్రణ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ ద్వారా నెఫ్రో టాక్సిక్ మెటల్‌కు సంబంధించి సాయిల్ పరీక్షలు నిర్వహించాలన్నారు. ఇప్పటికే గ్రామీణ నీటి సరఫరా శాఖ ఒకవైపు సురక్షిత తాగునీటిని అందిస్తూనే మరోవైపు భూగర్భ జలాల నమూనాలను భార, హానికర మూలకాలపై ఐసీఎంఆర్, ఏఎన్‌జీఆర్‌యూ ల్యాబ్స్‌లో నిర్వహించిన పరీక్షల ఫలితాలు సాధారణంగా ఉన్నందున ఇళ్ల ఆవరణల్లోని నీటి వనరుల నమూనాలను కూడా పరీక్షించాలని సూచించారు. ఒకవైపు శాస్త్రీయ శోధనలు నిర్వహిస్తూనే ఈలోపు 3,600 గృహాలున్న 15 తండాలతో పాటు తండాయేతర ప్రాంతాల్లోనూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎక్సైజ్ శాఖ ఇప్పటికే నవోదయం ద్వారా వివిధ కార్యక్రమాలు చేపడుతోందని.. వీటిని విస్తరించాల్సిన అవసరముందన్నారు. కాపుసారాకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయడం, విచ్చలవిడిగా పెయిన్ కిల్లర్స్, యాంటీ బయాటిక్స్ వంటివి వాడకుండా చూడటం తదితరాలపై ప్రచార సామగ్రిని, డిజిటల్ కంటెంట్‌నూ రూపొందించాలని ఆదేశించారు. వినూత్నంగా కళాజాత ప్రదర్శనలు ఏర్పాటుచేయాలన్నారు. అదేవిధంగా నెఫ్రాలజిస్టు, డయాలసిస్ సేవలు నిరాంటకంగా షెడ్యూల్ ప్రకారం కొనసాగేలా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీసీహెచ్ఎస్ డా. బీసీకే నాయక్, అసోసియేట్ ప్రొఫెసర్ కె.శ్రీనివాస్, జీజీహెచ్ నెఫ్రాలజీ విభాగాధిపతి సీహెచ్ నాగేశ్వరరావు, డా. ఎన్‌టీఆర్ వైద్య సేవ సమన్వయకర్త డా. జె.సుమన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ విద్యాసాగర్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పి.శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కట్నంకోసం వేధింపులు

**మరో పెళ్లి చేసుకున్న సిఐపై భార్య ఫిర్యాదు**

**హైదరాబాద్,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్) :**

అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేయడంతోపాటూ మరో మహిళను రెండో వివాహం చేసుకుని తనను వేధిస్తున్నాడని ఓ మహిళ ఆబిడ్స్ సీఐ నర్సింహాపై ఫిర్యాదు చేసింది. బాధిత మహిళ తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం బండమీదిగూడెంకు చెందిన కప్పల సోమలింగయ్య, అంజమ్మ కుమార్తె సంధ్యకు యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం వెల్దేవి గ్రామానికి చెందిన కుంభం నర్సింహకు 2012 లో వివాహం జరిగింది. నర్సింహ ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఆబిడ్స్ సీఐగా విధులు నిర్వర్తిస్తున్నాడు. వివాహ సమయంలో కట్నకానుకలు మొత్తం అప్పజెప్పారు. పెళ్లయిన కొద్ది రోజులకే అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేయడం మొదలు పెట్టాడని సంధ్య ఆవేదన వ్యక్తం చేసింది. తట్టుకోలేక 2024 జూన్‌లో తల్లిగారింటికి వచ్చి తన భర్తపై 2024 డిసెంబర్18న నల్లగొండ మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానంది. అక్కడ చర్యలు తీసుకోకపోవడంతో 2024 డిసెంబర్ 24న శాలిగౌరారంలో ఫిర్యాదు చేశానంది. ఇదిలా ఉండగా హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో గల తన కుమార్తెను చూసేందుకని ఈ నెల 4న పాఠశాలకు వెళ్లి తన కూతురిని తల్లిగారింటికి తీసుకుని వచ్చానని తెలిపింది. దీంతో తన కుమార్తె కిడ్నాప్‌నకు గురైందని నర్సింహ సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సరూర్‌నగర్ ఎస్ఐ మారయ్య, ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి, మహిళా హెడ్‌కానిస్టేబుళ్లు శుక్రవారం బండమీదిగూడెం వచ్చి తనను విచారించి వివరాలు నమోదు చేసుకుని వెళ్లారని సంధ్య తెలిపింది. ఈ విషయమై ఆబిడ్స్ సీఐ నర్సింహ వివరణ కోరగా, తన భార్యతో గొడవలు జరుగుతున్నాయిని దీంతో విడాకుల కోసం కోర్టును ఆశ్రయించానని తెలిపారు.

## ఢిల్లీలో మార్పు కోరుతూ ప్రజల తీర్పు

**మీడియా సమావేశంలో ఎంపి ఈటెల రాజేందర్**

**హైదరాబాద్,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్) :**

ఢిల్లీ ప్రజల బతుకులు మారాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని అక్కడ ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారని ఎంపీ ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. ఢిల్లీని తాగుబోతుల అడ్డాగా మార్చిన ఘనత కేజ్రీవాల్‌దని అన్నారు. శనివారం ఈటెల రాజేందర్ బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి మాట్లాడుతూ.. ఇది ఢిల్లీ ప్రజల స్పష్టమైన తీర్పు అని తేల్చిచెప్పారు. ఢిల్లీ గల్లీలో దుర్గంధం చూస్తే అన్నం కూడా తినలేం. ఢిల్లీ ప్రజల బతుకులు మారాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని ఈ తీర్పునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో మోదీకి 400 సీట్లు ఇవ్వనందుకు ప్రజలు బాధపడుతున్నారు. అందుకే ఆ తర్వాత జరిగిన అన్ని రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం అందిస్తున్నారు ప్రజలు. ఢిల్లీలో కేజ్రీవాల్ బాగుపడ్డాడు తప్ప.. పేద ప్రజల బతుకులు మారలేదు. గల్లీ గల్లీలో లిక్కర్ షాపులు ఏర్పాటు చేశారు. ఢిల్లీని తాగుబోతు రాష్ట్రంగా మార్చిన ఘనత కేజ్రీవాల్‌ది. లిక్కర్ స్కాం తో ఢిల్లీ ప్రజలు తలదించుకున్నారు. ఢిల్లీ ప్రజల చేతిలో కేజ్రీవాల్, సిసోడియాలు చావుదెబ్బ తిన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ లేదు. అన్ని ప్రాంతాల ప్రజలకు న్యాయం చేసే సత్తా మోదీకే ఉందని ప్రజలు నమ్ముతున్నారు. తెలంగాణలో పదేళ్లు బీఆర్ఎస్ పాలన చూశాక వారికి పొరపాటున కూడా ఓటేయొద్దని తెలంగాణ ప్రజలు అనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అతి తక్కువ కాలంలో వ్యతిరేకత మూటగట్టుకుంది. తొందర్లోనే ఢిల్లీ తీర్పు తెలంగాణలో రాబోతుంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ దుర్మార్గాలపై బీజేపీ మాత్రమే కొట్లాడుతుందని ప్రజలు నమ్ముతున్నారని ఈటెల పేర్కొన్నారు.

## శీష్‌మహహాల్ ఆరోపణలతో ఉక్కిరిబిక్కిరి

**ఆమ్ ఆద్మీకి అద్దాల మేడ ఎలా అంటూ విమర్శలు**
**అవినీతి వ్యతిరేక ఉద్యమంతో రాజకీయాల్లోకి కేజ్రీవాల్**
**అన్నా హజారే సూచనలు సైతం పాటించని నైజం**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్):**

2011 దిల్లీ జంతర్‌మంతర్.. అవినీతికి వ్యతిరేకంగా జన్‌లోక్‌పాల్ వ్యవస్థను తీసుకురావాలని గాంధేయవాది అన్నాహజారే దీక్ష.. ఆ వేదికపై కళ్లద్దాలు పెట్టుకొని అటూ ఇటూ తిరుగుతున్న ఒక మధ్యవయస్కుడు మీడియా దృష్టిలో పడ్డాడు. మధ్యతరగతికి ప్రతిబింబంగా ఉన్న ఆయనే అరవింద్ కేజ్రీవాల్. అన్నా హజరే ఉద్యమంతో ఎదిగి అనంతరం ఆమ్‌ఆద్మీ పార్టీని నెలకొల్పి దేశంలో అవినీతి వ్యతిరేక ఉద్యమకారులకు ఆశాకిరణంగా కనిపించాడు. ఎమర్జెన్సీ కాలంలో లోక్‌నాయక్ జయప్రకాశ్ ఉద్యమం తరహాలో దేశానికి ఆదర్శవంతంగా మారుతాడని ప్రజాస్వామ్యవాదులు ఆకాంక్షించారు. అయితే జన్‌లోక్‌పాల్ అని నినదించిన కేజ్రీవాల్ కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చుబెట్టి తన అధికార నివాసాన్ని మరమ్మతులు చేసుకోవడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమైంది. ఢిల్లీ ఓటర్లకు దేశంలోని ఇతర ప్రాంతాల ఓటర్లకు చాలా తేడా ఉంటుంది. ఎక్కువ మధ్యతరగతి ఉద్యోగ ఓటర్లతో పాటు దేశం నలుమూలల నుంచి వచ్చిన వారితో సహజంగానే చైతన్యం ఎక్కువగా ఉంటుంది. అందుకనే ఆయన సారథ్యంలో ఏర్పడిన ఆమ్‌ఆద్మీ పార్టీకి వారు మద్దతు ప్రకటించారు. స్థాపితమైన కొద్దినెలల్లోనే 2013లో జరిగిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70 సీట్లకు గాను ఏకంగా 28 సీట్లు గెలుచుకున్నారు. అనంతరం కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసినా కొద్దికాలానికే పడిపోవడంతో 2015లో ఎన్నికలు నిర్వహించగా ఏకంగా 67 సీట్లు గెలవడంతో ప్రధాన రాజకీయపక్షాలు ఉలిక్కిపడ్డాయి. తరువాత 2020లో జరిగిన ఎన్నికల్లో 62 సీట్లు గెలుచుకున్నారు. మరోసారి విజయం సాధిస్తామని ఆశిస్తున్న తరుణంలో ఓటమి పాలవడం గమనార్హం. అవినీతి వ్యతిరేక ఉద్యమానికి నేతృత్వం వహించిన అన్నాహజారే అప్పట్లో కేజ్రీవాల్‌ను పార్టీ పెట్టవద్దని కోరారట. అయితే అందుకు భిన్నంగా కేజ్రీవాల్ ఆమ్‌ఆద్మీని నెలకొల్పి దిల్లీ అంటే ఆమ్ ఆద్మీకి కోటగా మార్చాడు. మూడోసారి సీఎంగా ఉన్న పదవీకాలంలో ఆమ్‌ఆద్మీ అవినీతి ఆరోపణలతో కూరుకుపోయింది. పలువురు మంత్రులతో పాటు సీఎంగా ఉన్న కేజ్రీవాల్ మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లాల్సివచ్చింది. అవినీతికి వ్యతిరేకంగా ఆవిర్భవించిన పార్టీ అదే ఆరోపణల్లో కూరుకుపోవడంపై మీడియాలోనూ, ప్రజల్లోను పెద్ద ఎత్తున చర్చజరిగింది. సంప్రదాయ రాజకీయపక్షాలన్నీ అవినీతితో ఉన్నవని ఆరోపించిన కేజ్రీవాల్ అందుకు భిన్నంగా పార్టీ నిర్మాణం ఉంటుందని ప్రకటించినా ఆచరణలో విఫలమయ్యాడు. దిల్లీ సీఎం అధికార నివాసానికి దాదాపు 33 కోట్ల రూపాయల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టినట్టు 'కాగ్' నివేదిక పేర్కొనడం భాజపాకు ఆయుధమైంది. విపక్షాలు ఇదే అంశాన్ని భారీ ఎత్తున ప్రచారం చేశాయి. దిల్లీ ఓటర్లలో ఎక్కువమంది విద్యాధికులు కావడంతో ఈ అంశాన్ని గుర్తించారు. కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారు. హరియాణా ప్రభుత్వం యమునానది నీటిని విషంగా మార్చి సరఫరా చేస్తుందన్న ప్రచారం పనిచేయలేదు. ప్రధాని మోదీ తాను ఆ నీటినే తాగుతానని ప్రచారంలో స్పష్టం చేశారు. దీంతో కేజ్రీవాల్‌ను ఓటర్లు నమ్మలేదు. హరియాణా సీఎం సైనీ సైతం ఆ నీటిని తాగి చూపించడంతో కేజ్రీవాల్ ఆరోపణలకు హేతుబద్ధత లభించలేదు. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ స్థానే ఆమ్‌ఆద్మీపార్టీని తీర్చిదిద్దాలని కేజ్రీవాల్ ఆశించారు. దీంతో 2014 ఎన్నికల్లో ఏకంగా వారణాసిలో భాజపా పీఎం అభ్యర్థి నరేంద్రమోదీపై పోటీచేసి దారుణమైన ఓటమి చెందారు. అనంతరం కొన్నిరాష్ట్రాల్లో లభించిన ఓట్ల శాతంతో ఆమ్‌ఆద్మీని దేశ రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా రూపొందించాలని అనుకున్నారు. అయితే అందుకు మోడల్‌గా దిల్లీని రూపొందించలేదు. పంజాబ్‌లో శిరోమణి అకాలీదళ్, భాజపా విడిపోవడం కాంగ్రెస్ ప్రభావం తగ్గిపోవడంతో ప్రత్యామ్నాయంగా అక్కడి ఓటర్లు ఆమ్‌ఆద్మీని ఎన్నుకున్నారు. కానీ శాంతి భద్రతల సమస్యతో పాటు మాదక ద్రవ్యాలను అరికట్టకపోవడం...తదితర అంశాలతో దిల్లీలో ఉన్న పంజాబ్‌కు చెందిన ఓటర్లు భాజపాకు ఓట్లు వేశారు.

## ఆమ్ ఆద్మీ..అమీర్ బన్‌గయే

**కేజ్రీవాల్ తీరుతో జనంలో గుస్సా**
**అందుకే ఆప్ ఘోరంగా ఓటమిపాలు**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్) :**

అరవింద్ కేజ్రీవాల్.. దేశ రాజకీయాల్లో ఈ పేరు ఒక సంచలనంగా దూసుకుని వచ్చారు. అవినీతికి వ్యతిరేకంగా జన్‌లోక్‌పాల్ వ్యవస్థను తీసుకురావాలని గాంధేయవాది అన్నా హజారే చేసిన దీక్షతో ఒక్కసారిగా క్రేజ్ సంపాదించారు. మధ్యతరగతికి ప్రతిబింబంగా అందరి దృష్టిని ఆకర్షించిన ఆయన.. అన్నా హజారే ఉద్యమంతో ఎదిగి ఆ తర్వాత ఆప్‌ను నెలకొల్పి ఢిల్లీ గద్దెనెక్కారు. కామన్ మ్యాన్ ప్రోత్సాహంతో సింహాసనాన్ని అధిష్టించిన కేజ్రీవాల్.. ఇప్పుడు వాళ్లు కొట్టిన దెబ్బకు తల్లడిల్లుతున్నారు. తాజా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఈ మాజీ సీఎం దారుణ ఓటమిని మూటగట్టుకున్నారు. ఢిల్లీలో మధ్యతరగతి ప్రజలు ఎక్కువ. దేశం నలుమూలల నుంచి వచ్చిన మిడిల్ క్లాస్ జనాల్లో చైతన్యం కూడా ఎక్కువే. అందుకే మార్పుకు శ్రీకారం చుడతారు, తమ జీవితాలు మారుస్తారనే నమ్మకంతో కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్‌కు మద్దతుగా నిలిచారు. కానీ ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో ఆప్ జాతీయ కన్వీనర్ పూర్తిగా విఫలమయ్యారు. అవినీతిని నిర్మూలిస్తారని అనుకుంటే అదే ఆరోపణలతో పరువు పోగొట్టు కున్నారు. లిక్కర్ స్కామ్‌తో ఏకంగా జైలుకు వెళ్లొచ్చారు. కేజ్రీవాల్‌తో పాటు ఆప్ ముఖ్య నేతలు మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్ కూడా కటకటాల పాలయ్యారు. దీనికి తోడు ఢిల్లీ సీఎం అధికార నివాసానికి సుమారుగా రూ.33 కోట్ల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టినట్లు కాగ్ నివేదికలో తేలింది. ఇవన్నీ చూసిన ప్రజలు తట్టుకోలేకపోయారు. మార్పు తీసుకొస్తారని భావిస్తే ఢిల్లీని మరింత అగాథంలోకి కేజ్రీవాల్ నెట్టేశారనే భావన ప్రజల్లో పెరిగిపోయింది. అవినీతిని అంతమొందిస్తాడని భావిస్తే అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోవడం, జైలు పాలవడం, గెలుపు కోసం సాధ్యం కాని అడ్డగోలు హామీలు ఇవ్వడం, విశ్వసనీయత కోల్పోవడం, లెఫ్టినెంట్ గవర్నర్‌తో వరుస వివాదాలు, యమునా నది ప్రక్షాళన చేయకపోవడం, వాతావరణ కాలుష్యం పెరగడం లాంటివన్నీ కేజ్రీవాల్ మీద ప్రజల్లో వ్యతిరేకత పెరిగేలా చేశాయి. దీంతో ఇన్నాళ్లూ ఆప్‌కు సపోర్ట్‌గా ఉన్న మధ్యతరగతి ప్రజలు ఒక్కసారిగా రివర్స్ అయ్యారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు తెలిపారు. అందుకే ఆ పార్టీ 27 ఏళ్ల తర్వాత ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది. కేజ్రీవాల్‌తో సహా జైలుకు వెళ్లొచ్చిన ఆప్ నేతలను మధ్యతరగతి ప్రజలు ఓడించారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఢిల్లీ జనాభాలో 40 శాతం ఉన్న మిడిల్ క్లాస్ ప్రజలు కొట్టిన దెబ్బ నుంచి కేజ్రీవాల్ కోలుకోవడం అసాధ్యమనే కామెంట్స్ వస్తున్నాయి.

## మా అమ్మను గృహనిర్బంధం చేశారు

**మెహబూబా కూతురు ఇల్తిజా ఆరోపణ**

**శ్రీనగర్,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్):**

తనను, తన తల్లి, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీలను శనివారం గృహ నిర్బంధంలో ఉంచినట్లు పిడిపి నాయకురాలు ఇల్టిజా ముఫ్తీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో వీడియోను పోస్టు చేసారు. బుధవారం సైన్యం కాల్పుల్లో మరణించిన ట్రక్ డ్రైవర్ కుటుంబాన్ని పరామర్శించడానికి పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ సోపోర్‌కు వెళ్ళాలని అనుకున్నారు. ఆమె మాట్లాడతూ 'నా తల్లిని, నన్ను గృహ నిర్బంధంలో ఉంచారు. సైన్యం వసీం మీర్‌ను కాల్చి చంపిన సోపోర్‌ను సందర్శించడానికి ఆమె వెళ్లాల్సి ఉన్నందున మా గేట్లు మూసివేశారు' అని ఇల్టిజా ముఫ్తీ ఎక్స్ లో ఒక పోస్ట్‌లో తెలిపారు. మఖాన్ దిన్ కుటుంబాన్ని కలవడానికి నేను కథువాను సందర్శించా లనుకున్నాను. నన్ను బయటకు వెళ్లడానికి కూడా అనుమతించడం లేదు. ఎన్నికల తర్వాత కూడా కాశ్మీర్‌లో ఏమీ మారలేదు. ఇప్పుడు బాధితుల కుటుంబాలను ఓదార్చడం కూడా నేరంగా పరిగణించ బడుతోందని ఆమె పేర్కొన్నారు.

## భీష్మ ఏకాదశితో ఆలయాల్లో విష్ణు సహస్రనామ పారాయణం

**విజయవాడ,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్):**

భీష్మ ఏకాదశి పర్వదినాన పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే విష్ణు సహస్రపారాయణాలు చేపట్టారు. ఉదయం నుంచే వైష్ణవాలయాల్లో రద్దీ కనిపించింది. ప్రసిద్ధ ఆలయాలు భక్తులతో రద్దీగా మారాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తణుకులో కొలువైన భూదేవి శ్రీదేవి సమేత శ్రీ కేశవ స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారికి పురాణ కాలం నాటి చరిత్ర ఉంది. త్రిలోక సంచారి అయిన నారదుడు భూలోకంలో సంచారం చేస్తూ ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు స్వామివారిని ప్రతిష్ఠించినట్లు పురాణ కథనం. ఇంతటి విశిష్టత కలిగిన స్వామి వారిని భీష్మ ఏకాదశి పర్వదినాన దర్శించుకుంటే సర్వ శుభాలు జరుగుతాయని, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తులు విశ్వసిస్తారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం పాలకవర్గం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెలంగాణలోని యాదాద్రి, హైదరాబాద్ వెంటకేశ్వర స్వామి ఆలయాల్లో రద్దీ కనిపించింది.

## శంషాబాద్‌లో నాలుగు విమానాల అత్యవసర ల్యాండింగ్

**హైదరాబాద్,ఫిబ్రవరి8(జై భీమ్ న్యూస్):**

శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌లో నాలుగు అంతర్జాతీయ విమానాలు ల్యాండింగ్ అయ్యాయి. వాతావరణం అనుకూలించకపోవడంతో వాటిని ఇక్కడే ల్యాండ్ చేశారు. చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో వాతావరణం అనుకూలించకపోవడం కారణంగా అక్కడికి వెళ్లే విమానాలను శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు దారి మళ్లించారు. ఈ క్రమంలో.. సింగపూర్- చెన్నై, చెన్నై-సింగపూర్, లండన్- చెన్నై, ముంబయి-చెన్నై విమానాలను శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో ల్యాండింగ్ చేశారు. ఉదయం 7 గంటల నుండి చెన్నైలో దట్టమైన పొగమంచు కురుస్తోంది. ఈ క్రమంలో చాలా విమానాలను ఇతర ఎయిర్ పోర్టుకు దారి మళ్లించారు అధికారులు. ఈ క్రమంలో వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం చెన్నై విమానాశ్రయంలో ఖతార్ ఎయిర్‌వేస్ కార్గో విమానం ల్యాండింగ్ ప్రయత్నం విఫలం కావడంతో బెంగళూరు ఎయిర్ పోర్టుకు మళ్లించారు. మరోవైపు.. పొగమంచు కారణంగా దృశ్యమానత తక్కువగా ఉందని, రన్‌వేను చూడటం కష్టమవుతుందని చెన్నై విమానాశ్రయ అధికారులు తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా విమానాలను దారి మళ్లించామని చెబుతున్నారు. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి అధికారులు విచారం వ్యక్తం చేశారు.

# వన్డేలోనూ తేలిపోతున్న రోహిత్..

### టీమిండియాకు భారంగా హిట్ మ్యాన్



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ భారత క్రికెట్‌పై తనదైన ముద్ర వేశాడు. ముఖ్యంగా వన్డే ఫార్మాట్‌లో రోహిత్‌కు కళ్లు చెదిరే రికార్డు ఉంది. వన్డేల్లో సెంచరీ చేయడమే గొప్ప అంటే అతను మూడు సార్లు డబుల్ సెంచరీలతో కదం తొక్కా డు. దీన్ని బట్టి అతని బ్యాటింగ్ ఏ స్థాయిలో ఉంటుందో ఊహించుకోవచ్చు. కానీ కొంత కాలంగా రోహిత్ తన స్థాయికి తగ్గ ఆటను కనబరచడంలో విఫలమవుతున్నాడు. ఇటీవల న్యూ జిలాండ్, ఆస్ట్రేలియాలతో జరిగిన టెస్టు సిరీస్‌లలో విఫలమయ్యాడు. అంతకుముందు జరిగిన పరిమిత ఓవర్ల సిరీస్‌లోనూ తేలిపోయాడు. ఫామ్‌ను అందిపుచ్చుకునేందుకు ముంబై తరపున రంజీల్లో సయితం ఆడాడు. అయితే రంజీలో కూడా విఫలమయ్యాడు. రెండు ఇన్నింగ్స్‌లలోనూ ఘోర వైఫల్యం చవిచూశాడు. తాజాగా ఇంగ్లండ్‌తో నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి వన్డేలో కూడా తేలిపోయాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్ సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యాడు. ఏడు బంతులు ఆడి రెండు పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. రానున్న ఛాంపియన్స్ ట్రోఫీ నేపథ్యంలో రోహిత్ పేలవమైన ఫామ్ జట్టును కలవరానికి గురి చేస్తోంది. వరుస వైఫల్యాలు చవిచూస్తున్నా రోహిత్ తన బ్యాటింగ్ మెరుగు పరుచుకోవడంపై దృష్టి సారించడం లేదు. ప్రతిసారి చెత్త బ్యాటింగ్‌తో నిరాశ ప రుస్తున్నాడు. ఒకప్పుడూ వన్డేల్లో ఎదురులేని బ్యాటర్‌గా ఉన్న రో హిత్ ఇటీవల కాలంలో చాలా మ్యా చుల్లో రెండంకెల స్కోరును సయితం అందుకోలేక పోతున్నాడు. అతని వైఫల్యం జట్టుకు ప్రతికూలంగా మారింది. టెస్టు సిరీస్‌లలో విఫలమైన రోహిత్ తనకు కలిసి వచ్చే వన్డేల్లోనైనా జట్టుకు అండగా నిలుస్తాడని భావిస్తే నిరాశే మిగులుతోంది. ఇప్పటికైనా రోహిత్ తన ఆటను మెరుగు పరుచుకోవడంపై దృష్టి సారించాలి. సాధ్యమైనంత ఎక్కువగా నెట్స్‌లో శ్రమించాల్సి ఉంటుంది. రానున్న ఛాంపియన్స్ ట్రోఫీలో రోహితే టీమిండియాకు కీలకం అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే అతను ఫామ్ లేమీతో బాధపడుతుండడం జట్టుకు ఇబ్బందిగా మారింది. మిగిలిన రెండు వన్డేల్లోనైనా రోహిత్ తన స్థాయికి తగ్గ బ్యాటింగ్‌ను కనబరచాల్సి ఉంటుంది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే సత్తా కలిగిన రోహిత్ చెలరేగితే టీమిండియా బ్యాటింగ్ కష్టాలు చాలా వరకు తేలిపోతాయి. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌తో కలిసి అతను జట్టుకు శుభారంభం అందించాల్సి ఉంది. రోహిత్ గాడిలో పడితే మిగిలిన రెండు వన్డేల్లో ఇంగ్లండ్ బౌలర్లకు ఇబ్బందులు ఖాయం. అయితే రోహిత్ ఫామ్‌ను అందుకుంటాడా లేక పేలవమైన ఫామ్‌తో మరోసారి తేలిపోతాడ అనేది వేచి చూడాల్సిందే.

## బీసీసీఐ మరో కీలక సమావేశం..




రెండు నెలల వ్యవధిలో బీసీసీఐ రెండో ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసింది. మార్చి 1న జరిగే ఈ సమావేశంలో కొత్త సంయుక్త కార్యదర్శిని ఎన్నుకోనున్నారు. దాదాపు నెల రోజులుగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. గత నెలలో జై షా స్థానంలో దేవ్‌జిత్ సైకియా బీసీసీఐ కొత్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఈ పోస్టు ఖాళీగా ఉంది. భారత క్రికెట్ బోర్డు రాజ్యాంగం ప్రకారం.. ఏదైనా సందర్భంలో పోస్టు ఖాళీ అయితే దానిని 45 రోజుల్లోగా భర్తీ చేయాల్సి ఉంటుంది. ఖాళీగా ఉన్న జాయింట్ సెక్రటరీ పోస్టుల భర్తీకి బీసీసీఐ మార్చి 1న ప్రత్యేక సాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. కొత్త సెక్రటరీ దేవ్‌జిత్ ఫిబ్రవరి 6న %ు+వీ%కి సంబంధించి అన్ని రాష్ట్ర సంఘాలకు నోటీసు పంపారు. ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో ఈ సమావేశం జరగనుందని సమాచారం. నిబంధనల ప్రకారం ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసేందుకు 21 రోజుల ముందుగానే అన్ని రాష్ట్ర సంఘాలు నోటీసులివ్వాలి. గత %ు+వీ%లో జరిగిన ఎన్నికలలో దేవ్‌జిత్ సైకియా బోర్డ్ కొత్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కోశాధికారి బాధ్యతను ప్రభతేజ్ సింగ్ భాటియాకు అప్పగించారు. ఇద్దరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బీసీసీఐ కొత్త జాయింట్ సెక్రటరీ రేసులో చాలా మంది పేర్లు ఉన్నాయి. ఈ జాబితాలో బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అభిషేక్ దాల్మియా పేరు ముందంజలో ఉంది. అదే సమయంలో ఢిల్లీ క్రికెట్ అసోసియేషన్ చీఫ్ రోహన్ జైట్లీ పేరును కూడా పరిశీలించవచ్చు. ముంబై క్రికెట్ అసోసియేషన్‌తో సంబంధం ఉన్న సంజయ్ నాయక్ కూడా రేసులో ఉన్నారు. సెక్రటరీ, ట్రెజరర్ మాదిరిగానే జాయింట్ సెక్రటరీని ఎంపిక చేసేందుకు ఎలాంటి ఎన్నికలు జరగవని భావిస్తున్నారు.

## ఆర్సీబీకి జోష్ హేజిల్‌వుడ్ రూపంలో సమస్యలు

ఐపీఎల్ ప్రారంభానికి సమయం దగ్గర పడుతుంది. ఇంగ్లాండ్ సిరీస్ తర్వాత ఛాంపియన్ ట్రోఫీ మొదలవుతుంది. ఈ టోర్నీ ముగిసిన వెంటనే ఐపీఎల్ ప్రారంభమవుతుంది. ఇందుకోసం ఫ్రాంచైజీలు జట్లను సిద్ధం చేస్తున్నాయి. అంతర్జాతీయ టోర్నీలలో ఆటగాళ్ల ప్రదర్శనపై కూడా జట్ల ఓనర్లు ఓ కన్నేసి ఉంచారు. కొందరు రాణిస్తుండగా మరికొందరు బ్యాడ్ ఫామ్ తో టెన్షన్ పెడుతున్నారు. మరోవైపు ఆటగాళ్ల గాయాల బెడద పట్టుకుంది. 17 సీజన్లు గడిచినా.. ఒక్క టైటిల్ నోచుకోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రతి సీజన్లో హాట్ ఫేవరెట్ గానే బరిలోకి దిగుతుంది. గడిచిన సీజన్లో అద్భుతంగా రాణించి టైటిల్ వేటలో పోటీ పడింది. కానీ అదృష్టం కలిసి రాక చివర్లో టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇప్పుడు ఆ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ జట్టుకు తలనొప్పిగా మారాడు. మెగా వేలంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈ ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ ని 12.50 కోట్లకు కొనుగోలు చేసింది. దీనికి ముందు కూడా అతను ఐపీఎల్‌లో ఆర్‌సిబి తరపున ఆడాడు. కానీ వచ్చే సీజన్లో హేజిల్‌వుడ్ ఆడటం కష్టంగానే కనిపిస్తుంది. ఇదే జరిగితే ఆర్సీబీ దెబ్బ ఎదురుదెబ్బ తగిలినట్లే అవుతుంది. ఇటీవల జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సందర్భంగా జోష్ హేజిల్‌వుడ్ గాయపడ్డాడు. హాజెల్‌వుడ్ ఇంకా ఫిట్‌గా లేడు. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీ నుండి కూడా నిష్క్రమించే అవకాశం ఉంది. జోష్ హాజిల్‌వుడ్ 2020 నుండి 2023 వరకు ఆర్‌సీబీకి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మరోవైపు ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ కూడా గాయపడ్డాడు. అతను కూడా ఛాంపియన్స్ ట్రోఫీ నుండి వైదొలగొచ్చన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. కమ్మిన్స్ కాలి గాయంతో బాధపడుతున్నాడని, దీంతో ఐసిసి టోర్నమెంట్‌లో ఆడే అవకాశం లేదని ఆస్ట్రేలియా ప్రధాన కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ ధ్రువీకరించారు. ఇదే జరిగితే ఆస్ట్రేలియాపై భారీ ఎఫెక్ట్ పడే అవకాశం ఉంది.



# సిసిఎల్ ప్రారంభం




సెలబ్రిటీ క్రికెట్ లీగ్ 2025 ఈ రోజు నుంచి గ్రాండ్‌గా ప్రారంభం కానుంది. 11వ సీజన్‌కు సంబంధించి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టాలీవుడ్, కోలీవుడ్, శాండిల్ వుడ్ , బాలీవుడ్ సినీ తారలు క్రికెట్ మైదానంలో తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. మొత్తం 8 జట్లు పాల్గొంటున్న ఈ టోర్నమెంట్ మార్చి 2వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ రోజు తొలి రోజు మ్యాచ్‌లో మధ్యాహ్నం 2 గంటలకు చెన్నై రైనోస్ జం బెంగాల్ టైగర్స్ మధ్య తొలి పోరు జరుగనుంది. అదే రోజు సాయంత్రం 6 గంటలకు తెలుగు వారియర్స్ జం కర్ణాటక బుల్డోజర్స్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లు బెంగళూరు వేదికగా జరుగనున్నాయి. క్రికెట్‌తో పాటు సినిమాటిక్ గ్లామర్ మేళవింపుతో ఈ టోర్నీ అభిమానులకు వినోదాన్ని అందించనుంది. ఈ సీజన్‌లోనూ తెలుగు వారియర్స్ విజేతగా నిలుస్తుందా? లేక మరే ఇతర జట్టు టైటిల్‌ను గెలుచుకుంటుందా? అనే ఉత్కంఠ నెలకొంది. గత సీజన్లలో మంచి ప్రదర్శన కనబరిచిన జట్లు ఈసారి మరింత స్ట్రాంగ్‌గా ఆడేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ టోర్నీలో నటీనటులు తమ క్రికెట్ స్కిల్స్ ప్రదర్శిస్తూ అభిమానులను అలరించనున్నారు. తెలుగు ప్రేక్షకులకు మరింత ఆసక్తి కలిగించేలా ఈ నెల 14, 15వ తేదీల్లో హైదరాబాద్‌లో నాలుగు మ్యాచ్‌లు జరగనున్నాయి. వీటి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్రికెట్ ప్రేమికుల కోసం సినీ తారల మ్యాచ్‌లు మరింత ఉత్సాహభరితంగా మారనుండటంతో వీక్షకులలో భారీ అంచనాలు నెలకొన్నాయి. సెలబ్రిటీ క్రికెట్ లీగ్ కేవలం క్రీడానికే కాకుండా సినీ పరిశ్రమల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పేందుకు సహాయపడుతోంది. టికెట్లు ఇప్పటికే హాట్‌కేక్‌లా అమ్ముడవుతున్నాయి. మరి, ఈ సీజన్‌లో ఏ జట్టు ఛాంపియన్‌గా నిలుస్తుందో చూడాలి!


# టీమిండియా వన్డే

### టీ20 జట్టుకు కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా?

భారత వన్డే, టెస్టు జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ ప్రస్తుతం ఫామ్ లేక ఇబ్బంది పడుతున్నాడు. ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్, ఆ తర్వాత రంజీ ట్రోఫీ, ఇప్పుడు ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి వన్డేలోనూ విఫలమయ్యాడు. నాగ్‌పూర్ వన్డేలో రోహిత్ 2 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ రాణించలేకపోతే రోహిత్ నుంచి కెప్టెన్సీని తప్పించి హార్దిక్ పాండ్యాకు అప్పగించవచ్చని ఇప్పుడు ఓ కొత్త నివేదిక వెల్లడించింది. రోహిత్ శర్మ సారథ్యంలోని ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా రాణించలేకపోతే, హార్దిక్ కొత్త కెప్టెన్‌గా మారవచ్చని దైనిక్ భాస్కర్‌లో ఓ నివేదిక వచ్చింది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ హార్దిక్ పాండ్యాను ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌కు వైస్ కెప్టెన్‌గా చేయాలని కోరుకున్నారని, అయితే రోహిత్ శర్మ, అజిత్ అగార్కర్‌లు శుభమాన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా చేయాలని కోరినట్లు వార్తలు వచ్చాయి. ఇంతలో సూర్యకుమార్ యాదవ్ ఫామ్‌ను పరిగణనలోకి తీసుకుంటే టీ20 జట్టు కమాండ్‌ను కూడా హార్దిక్‌కు అప్పగించే అవకాశం ఉందని నివేదికలో పేర్కొన్నారు.హార్దిక్‌కు అన్యాయం జరిగిందని బీసీసీఐ, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ లోపల చాలా మంది నమ్ముతున్నారు. ఫిట్‌నెస్ సంబంధిత సమస్యల కారణంగా అతను కెప్టెన్సీని కోల్పోవలసి వచ్చింది. కానీ అతని వ్యక్తిగత ఫామ్ అద్భుతంగా ఉంది. మరోవైపు సూర్యకుమార్ యాదవ్ గురించి చెప్పాలంటే.. అతను ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు టీ20 ఇన్నింగ్స్‌లలో 28 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇలాంటి పరిస్థితుల్లో సూర్య నుంచి కెప్టెన్సీని తీసుకుని హార్దిక్‌కు అప్పగించే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. తొలి వన్డేలో ఇంగ్లండ్‌పై భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రెండో మ్యాచ్ ఫిబ్రవరి 9న కటక్‌లో, మూడో మ్యాచ్ ఫిబ్రవరి 12న అహ్మదాబాద్‌లో జరగనుంది. ఇకపోతే ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ తర్వాత భారత్ ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొననుంది. ఈ ట్రోఫీలో భారత్ విజయం సాధిస్తే రోహిత్ శర్మ భవిష్యత్తుకు ఏ ఢోకా ఉండదు. ఒకవేళ మొదట్లోనే టీమిండియా ఇంటి బాట పడితే జట్టులో అనేక మార్పులు చేసుకోనున్నాయి. అందులో ముఖ్యంగా వన్డే జట్టు కెప్టెన్సీ పాండ్యా చేతుల్లోకి వెళ్లడం.



# ఆధిక్యం దిశగా ఆస్ట్రేలియా



శ్రీలంకతో జరుగుతున్న రెండో, చివరి టెస్టులో ఆస్ట్రేలియా భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. శ్రీలంక తొలి ఇన్నింగ్స్ లో 257 పరుగులకు ఆలౌటైంది. దినేశ్ చండీమల్ (74), వికెట్ కీపర్ కుశాల్ మెండిస్ 85 (నాటౌట్) జట్టుకు అండగా నిలిచారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్, కునెమన్, లియాన్ మూడేసి వికెట్లను పడగొట్టారు. తర్వాత తొలి ఇన్నింగ్స్ చేపట్టిన ఆస్ట్రేలియా శు క్రవారం రెండో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 330 పరుగులు చేసింది. ఓపెనర్ ట్రావిస్ హెడ్ (21), వన్‌డౌన్‌లో వచ్చిన మార్నస్ లబుషేన్ (4) ఎక్కువ సేపు క్రీజులో నిలువలేక పోయారు. మరోవైపు ఓపెనర్ ఉస్మాన్ ఖ్వాజా 36 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. దీంతో ఆస్ట్రేలియా 91 పరుగులకే మూడు వికెట్లను కోల్పోయింది. ఈ దశలో ఇన్నింగ్స్‌ను మెరుగు పరిచే బాధ్యతను కెప్టెన్ స్టీవ్ స్మిత్, వికెట్ కీపర్ అలెక్స్ కారే తమపై వేసుకున్నారు. ఇద్దరు లంక బౌలర్లను ధీటుగా ఎదుర్కొంటూ ముందుకు సాగారు. ఈ జోడీని విడగొట్టేందుకు లంక బౌలర్లు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. స్మిత్ రక్షణాత్మకంగా బ్యాటింగ్ చేశాడు. కారే దూకుడును ప్రదర్శించాడు. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన స్మిత్ 9 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 120 పరుగులు చేసి క్రీజులో ఉన్నాడు. ఇక ధాటిగా ఆడిన కారే 156 బంతుల్లో 13 ఫోర్లు, రెండు సిక్సర్లతో అజేయంగా 139 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా ఈ మ్యాచ్‌లో ఇప్పటికే 73 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని సాధించింది.

జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

## ఎన్నాళ్ళో వేచిన ఉదయం



ఎన్నాళ్ళో వేచిన ఉదయం అనే పాట ఇప్పుడు నాగచైతన్యకు బాగా సరిపోతుంది. ఎందుకంటే గత కొన్ని సినిమాలు కనీస టాక్ తెచ్చుకోలేక యుఎస్ ప్రీమియర్ల నుంచే డిజాస్టర్ అనిపించుకోవడం అభిమానులను తీవ్ర కలవరానికి గురి చేసింది. థాంక్ యు, కస్టడీ మొదటి రోజు సాయంత్రానికే చేతులెత్తేసిన వైనం అంత సులభంగా మర్చిపోయేది కాదు. అతిథి పాత్ర చేసిన బాలీవుడ్ మూవీ లాల్ సింగ్ చద్దా సైతం దారుణమైన ఫలితాన్ని అందుకుంది. వెబ్ సిరీస్ దూతకు మంచి పేరే వచ్చినప్పటికీ దాని రీచ్ తక్కువ కాబట్టి థియేట్రికల్ గా బలంగా ఋజువు చేసుకోవాలనే కసి చైతులో కొన్ని నెలలుగా రగులుతోంది. ఈ ఎదురు చూపులకు తండేల్ తెరవేసినట్టే. ఇండస్ట్రీ రికార్డులు బద్దలు కొట్టే టాక్ కాదు కానీ బాగుంది, నిరాశపరచలేదనే కామెంట్స్ పబ్లిక్ తో పాటు రివ్యూలలోనూ కనిపించాయి. ఆ ఆనందం చైతు మొహంలో స్పష్టమవుతోంది. నిన్న సాయంత్రం జరిగిన సక్సెస్ ప్రెస్ మీట్ లో ఆ భావోద్వేగాన్ని మీడియా ప్రతినిధులు గమనించారు. హిట్ మాట విని చాలా కాలమయ్యిందని తనే స్వయంగా ఒప్పుకోవడం చూస్తే ఇంత కాలం ఎంత బాధపడ్డాడో అర్థమవుతోంది. సాయిపల్లవి లాంటి డామినేటింగ్ ఆర్టిస్ట్ ఉన్నప్పటికీ ఆమె కన్నా ఎక్కువ తన పెర్ఫార్మన్స్ గురించి మాట్లాడుకోవడం చైతు సాధించిన మరో బెంచ్ మార్కని చెప్పొచ్చు. సో అక్కినేని అభిమానులకిది హ్యాపీ మూమెంట్. తండేల్ నెంబర్లు ఎలా ఉంటాయని ఊహించడం ఇప్పుడు తొందరపాటే అవుతుంది కానీ ప్రమోషన్లు ఆపకుండా జనాలకు సినిమాను మరింత చేరువగా చేసే బాధ్యతను చైతు టీమ్ తీసుకోబోతోంది. అల్లు అరవింద్ దీని కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నారట.

## బ్యాడ్ అంటూనే భేష్షుగా చూస్తున్నారు



మేము పాత చింతకాయ పచ్చడి సినిమా తీస్తున్నాం అని పబ్లిసిటీ చేయాలంటే నిర్మాతకు బోలెడు ధైర్యం కావాలి. అందులోనూ ఒక ఫేడ్ అవుట్ హీరో మీద భారీ బడ్జెట్ పెట్టినప్పుడు. కానీ బాలీవూడ్ మూవీ 'బ్యాడ్ ఆస్ రవికుమార్' విషయంలో ప్రొడ్యూసర్లు ఈ రిస్కు తీసుకున్నారు. ఏదైతే ట్రోలింగ్ కు గురవుతుందని అందరూ భావించారో అదే ఇప్పుడు వరంగా మారింది. నిన్న రిలీజైన ఈ క్రిన్జ్ ఎంటర్ టైనర్ కు సుమారు అయిదు నుంచి పది కోట్ల మధ్యలో వసూళ్లు వచ్చాయని ట్రేడ్ టాక్. అమీర్ ఖాన్ సెలబ్రిటీలందరినీ తీసుకొచ్చి మరీ ప్రోమోట్ చేసిన తన కొడుకు సినిమా లవ్ యాపాకు ఇందులో సగం కూడా రాలేదు. అలాని బ్యాడ్ ఆస్ రవికుమార్ బాగుందని కాదు. నిజంగానే టైటిల్ కు తగ్గట్టు రొట్ట రొటీన్ గా ఉంది. భరించలేని యాక్షన్, మితిమీరిన ఎలివేషన్, బాబోయ్ అనిపించే ఫైట్లు, హద్దులు దాటిన డైలాగులు ఒకటా రెండా సర్వ అవలక్షణాలు ఈ సినిమాలో ఉన్నాయి. అయితేనేం ఒక్కోసారి శుచీ శుభ్రత లేని రోడ్డు సైడ్ బిర్యానీ కోసం జనాలు ఎగబడినట్టు ఈ చిత్రానికి వర్కౌట్ అయ్యేలా ఉంది. హిమేష్ రేషమియా చాలా కాలంగా ఫామ్ లో లేడు. హీరోగా సంగీత దర్శకుడిగా తన ఉనికికి ప్రేక్షకులు దాదాపు మర్చిపోయారు. అలాంటి టైంలో ఈ బ్యాడ్ యాస్ రవికుమార్ తో వచ్చి ఊహించని సర్ప్రైజ్ ఇచ్చాడు. ఇందులో ప్రభుదేవా ఓ కీలక పాత్ర పోషించడం విశేషం. బడ్జెట్ లెక్క లేనట్టుగా ఖర్చు పెట్టారు. దేశవిదేశాల్లో షూట్ చేశారు. ఖరీదైన లొకేషన్లు ఎన్నో ఉన్నాయి. హిమేష్ స్వీయ నిర్మాణం కావడంతో బోలెడంత క్రియేటివ్ లిబర్టీ తీసుకున్నాడు.


## ఏమిటో నితిన్ ధైర్యం?



అంతా అనుకున్నట్లు జరిగితే నితిన్ కొత్త చిత్రం రాబిన్ హుడ్ ఎప్పుడో రిలీజైపోయి ఉండాలి క్రిస్మస్‌కు అనుకున్న ఆ చిత్రం కొన్ని కారణాలతో వాయిదా పడింది. ఒక దశలో సంక్రాంతి రిలీజ్ అన్నారు కానీ.. అలాంటిదేమీ జరగలేదు. వేసవి సీజన్‌ను ఆరంభిస్తూ మార్చి 28న ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నట్లు చివరగా కొన్ని వారాల కిందటే ప్రకటించారు. కానీ అదే రోజుకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మూవీ హరిహర వీరమల్లు షెడ్యూల్ అయి ఉండడంతో అయోమయం తప్పలేదు. పవన్‌కు వీరాభిమాని అయిన నితిన్.. తన ఆరాధ్య కథానాయకుడి సినిమాకు పోటీగా తన చిత్రాన్ని రిలీజ్ చేస్తాడని ఎవ్వరూ భావించడం లేదు. దీన్ని బట్టి పవన్ సినిమా మార్చి 28న రాదని ఫిక్సయిపోయారు అందరూ. కానీ గత కొన్ని రోజులుగా హరిహర వీరమల్లు అప్‌డేట్స్‌తో ఊరిస్తోంది. ఇటీవలే నిర్మాత ఏఎం రత్నం సైతం తమ చిత్రాన్ని మార్చి 28నే రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. హరిహర వీరమల్లు షూట్ గురించి కూడా ఇటీవలే అప్‌డేట్ బయటికి వచ్చింది. పవన్ మీద వారం రోజుల చిత్రీకరణ మాత్రమే మిగిలుందని.. ఆ షెడ్యూల్ కోసం పవన్ కాల్ షీట్స్ కూడా ఇచ్చాడని వార్తలు వచ్చాయి. దీంతో హరిహర వీరమల్లు మార్చి 28కి వస్తుందని పవన్ ఫ్యాన్స్ ఫిక్స్ అయిపోయి ఉన్నారు. అదే నిజమైతే నితిన్ సినిమా ఆటోమేటిగ్గా రేసు నుంచి తప్పుకుంటుందని భావిస్తున్నారు. కానీ రాబిన్ హుడ్ రిలీజ్ విషయంలో మైత్రీ మూవీ మేకర్స్ వాళ్లు తగ్గట్లేదు. తాజాగా 50 రోజుల రిలీజ్ కౌంట్ డౌన్‌తో ఒక పోస్టర్ వదిలారు. సినిమా థియేటర్లలో ఈ సినిమా టీజర్‌ను ప్రదర్శిస్తూ ప్రమోషన్ల సందడి కూడా ఆరంభించారు. మరి పవన్ సినిమా వస్తుందని తెలిసే నితిన్ పోటీకి సై అంటున్నాడా.. లేక పవన్ సినిమా మార్చి 28 రాదన్న ధీమానా అన్నది అర్థం కావడం లేదు. నితిన్‌తో పాటు మైత్రీ అధినేతలు కూడా పవన్‌కు అత్యంత సన్నిహితులే.

# బాలకృష్ణని సత్కరించిన సినీ ప్రముఖులు

తెలుగు చలనచిత్ర పరిశ్రమకు విశేష సేవలు అందించిన ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే, బసవతారకం కాన్సర్ హాస్పిటల్ చైర్మన్ నందమూరి బాలకృష్ణకి భారత ప్రభుత్వంచే పద్మ భూషణ్ పురస్కారం ప్రకటించబడిన సందర్భంగా, తెలుగు చిత్ర పరిశ్రమ ప్రముఖులు నందమూరి బాలకృష్ణ నివాసానికి వెళ్లి ఆయనకు అభినందనలు తెలిపారు. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పి. భరత్ భూషణ్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు కెఎల్ దామోదర్ ప్రసాద్, కార్యదర్శి తుమ్మల ప్రసన్న కుమార్, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మాదాల రవి, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి కె అనుపమ్ రెడ్డి, తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్, కార్యదర్శి కె. అమ్మిరాజు, కోశాధికారి వి సురేష్, తెలుగు సినీ రైటర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఉమర్జీ అనురాధ తదితర మొత్తం ఇండస్ట్రీ నుండి 10 అసోసియేషన్‌లు, యూనియన్‌లు నందమూరి బాలకృష్ణని కలసి ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వారంతా కలిసి త్వరలో నందమూరి బాలకృష్ణని సన్మానించేందుకు తెలుగు చిత్ర పరిశ్రమ ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలియజేశారు.




ఈ సందర్భంగా సినీ ప్రముఖులు మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ నటుడిగానే కాదు, సినీ పరిశ్రమకు చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కడం ఎంతో గర్వించదగ్గ విషయం అని అన్నారు.

## శివరాత్రి కానుకగా 'మజాకా'




పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్‌టైనర్‌లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. మేకర్స్ మజాకా రిలీజ్ డేట్‌ని ప్రకటించారు. హైలీ ఎంటర్‌టైనింగ్ మూవీ మజాకా శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో సందీప్ కిషన్, రీతు వర్మ స్టయిలిష్ అండ్ కలర్‌ఫుల్ డ్యాన్స్ మూమెంట్ అందరినీ ఆకట్టుకుంది. మాస్ ఎంటర్‌టైనర్‌లను రూపొందించడంలో త్రినాధ రావు నక్కిన మరోసారి తన మార్క్ చూపించబోతున్నారు. త్రినాధ రావు నక్కినతో విజయవంతమైన ప్రాజెక్టులలో కలిసి పనిచేసిన రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ, మజాకాకు కథ, స్క్రీన్‌ప్లే. డైలాగ్స్ రాస్తున్నారు.

## అసలేం మారలేదు గురూ..




ఫస్ట్ మూవీతోనే టాలీవుడ్ ఇండస్ట్రీలో చాలా పాపులర్ అయ్యింది. అందం, అభినయంతో ఆకట్టుకున్న ఈ వయ్యారి.. ఆ తర్వాత మాత్రం అంతగా ఆఫర్స్ అందుకోలేదు. కొద్ది రోజులకే ఇండస్ట్రీకి దూరమయ్యింది. ఆమె మరెవరో కాదు.. నికీషా పటేల్. అసలు ఈ పేరు తెలుగు జనాలకు పరిచయం లేదు. కానీ ఆమె నటించిన సినిమా పేరు చెబితే ఠక్కున గుర్తుపట్టేస్తారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాలకు తెలుగు రాష్ట్రాల్లో ఏ స్థాయిలో క్రేజ్ ఉంటుందో చెప్పక్కర్లేదు. ఇప్పటివరకు ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో మెప్పించారు. అందులో కొమరం పులి ఒకటి. డైరెక్టర్ ఎస్జే సూర్య దర్శకత్వం వహించిన ఈ సినిమా భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా కమర్షియల్ హిట్ కాలేదు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది. 2010లో రిలీజ్ అయిన ఈ సినిమాలోని సాంగ్స్ మాత్రం సూపర్ హిట్ అయ్యాయి. ఏఆర్ రెహమాన్ అందించిన మ్యూజిక్ శ్రోతలను కట్టిపడేసింది. అయితే ఇందులో పవన్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించారు. అలాగే ఈ సినిమాలో పవన్ సరసన కథానాయికగా నికీషా పటేల్ నటించింది. తెలుగులో ఫస్ట్ సినిమా అయినప్పటికీ.. అందం, యాక్టింగ్ తో పాపులర్ అయ్యింది నికీషా. ఈ సినిమాలో గ్లామర్ లుక్స్ తో మెస్మరైజ్ చేసింది. కానీ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అంతగా హిట్ కాకపోవడంతో నికీషాకు తెలుగులో ఆఫర్స్ రాలేదు. కొమరం పులి తర్వాత కొన్ని సినిమాల్లో నటించింది నికీషా. ఆ తర్వాత ఉన్నట్లుండి సినిమాలకు దూరమయ్యింది.

## కోడలంటే ఇలా ఉండాలి!



ప్రముఖ నటి ప్రియాంక చోప్రా బాలీవుడ్‌కే పరిమితం కాలేదు. ఇప్పుడు హాలీవుడ్‌లో కూడా ఈ ముద్దుగుమ్మ పేరు మార్మోగిపోతోంది. భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఆమెకు కోట్లాది మంది అభిమానులు ఉన్నారు. ప్రస్తుతం తన భర్త నిక్ జొనాస్ తో కలిసి అమెరికాలోనే ఉంటోంది ప్రియాంక. గతంలో లాగా బాలీవుడ్ లోనూ ఎక్కువగా సినిమాలు చేయడం లేదు. అయితే తరచూ భారత్ కు వస్తుంటుందీ అందాల తార. పండగలు, ప్రత్యేక సందర్భాల్లో తన బంధువులతో కలిసి వేడుక చేసుకుంటుంది. కాగా ప్రియాంక ప్రస్తుతం తన సోదరుడు సిద్ధార్ పెళ్లి పనుల్లో బిజీగా ఉంటోంది. ఈ వేడుక కోసం గత కొన్ని నెలలుగా భారత్ లోనే ఉంటోందీ గ్లోబల్ బ్యూటీ. ఈ క్రమంలో ప్రియాంక ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. కాగా ప్రియాంక హాలీవుడ్‌లో పనిచేస్తున్నప్పటికీ, ప్రస్తుతం అమెరికాలో నివసిస్తున్నప్పటికీ భారతీయ సంప్రదాయాలకు బాగా ప్రాధాన్యమిస్తుంది. తాజాగా ఆమె సిద్ధార్థ్ చోప్రా ప్రీ-వెడ్డింగ్ వేడుకకు అద్భుతమైన స్ట్రాప్‌లెస్ గౌను ధరించి వచ్చింది. ఈ వేడుకలో ప్రియాంక అత్తమామలు కూడా ఆమెతో కనిపించారు. ఫొటోలకు పోజులిచ్చేటప్పుడు కూడా ప్రియాంక తన అత్తమామలను మర్చిపోలేదు. వారిని ప్రత్యేకంగా ఆహ్వానించి ఫోటోలు దిగింది. అదే సమయంలో ప్రియాంక తన అత్తగారి కోసం చేసిన ఒక పని అందరి మన్ననలు అందుకుంటోంది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. దీనిని చూసిన అభిమానులు, నెటిజన్లు ప్రియాంకను ప్రశంసలతో ముంచెత్తారు.

## మరో తెలుగు సినిమాలో బిగ్ బి



అమితాబ్ బచ్చన్.. ఈ పేరుకు ప్రత్యేకంగా పరిచయాలు అవసరమా చెప్పండి..? ఆయన పేరే ఓ బ్రాండ్..! కొన్నేళ్ళ కింది వరకు కేవలం హిందీలోనే నటించిన అమితాబ్ జీ.. ఇప్పుడు అన్ని భాషల్లోనూ ఓకే అంటున్నారు. మరీ ముఖ్యంగా తెలుగుపై ఒకింత ఎక్కువ ప్రేమనే చూపిస్తున్నారు. పైగా బిగ్ బి ఉన్న సినిమాలు బాగా ఆడుతున్నాయి కూడా. మనం సినిమాలో కొన్ని సెకన్లు కనిపించిన బిగ్ బి.. సైరాలో మాత్రం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గురువు గోసై వెంకన్నగా నటించి మెప్పించారు. ఇక నాగ్ అశ్విన్ తెరకెక్కించిన 2024 బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ కల్కిలో అశ్వద్ధామగా అదరగొట్టారీయన. ఇందులో బిగ్ బి నటనకి థియేటర్లు దద్దరిల్లిపోయాయి. అశ్వద్ధామ అంటే ఆయనే గుర్తువచ్చేలా పెర్ఫార్మెన్స్ చేసారు. 2024లో జరిగిన ఏఎన్నార్ అవార్డుల వేడుకలో నేనూ తెలుగు నటుడినే.. నన్ను కూడా గుర్తు పెట్టుకోండి అంటూ ఆయన చేసిన కామెంట్స్ దేశవ్యాప్తంగా ట్రెండ్ అయ్యాయి. బిగ్ బి చెప్పినట్లుగా.. ఆయనలోని నటుడిని మన దర్శకులే ఎక్కువగా వాడుకుంటున్నారు.. గౌరవిస్తున్నారు కూడా. తాజాగా విజయ్ దేవరకొండ, రాహుల్ సంక్రీత్యన్ సినిమాలో కీలక పాత్ర కోసం అమితాబ్ పేరు వినిపిస్తుంది. 1850ల నాటి కథ ఇది.. ఇందులో బిగ్ బి కోసం డిఫరెంట్ క్యారెక్టర్ రాహుల్ డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. మొత్తానికి మెల్లమెల్లగా మన వాడైపోతున్నారు బాలీవుడ్ మెగాస్టార్.